RNI NO. TELTEL/2021/81092

Published from Jagtial

Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 325 వెల - రూ 5 : 00


ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

శుక్రవారం 14, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కేసీఆర్ రంగ ప్రవేశంతో తొలి విజయం



**విశాఖ ఉక్కుపై కేటీఆర్ వ్యాఖ్యలు**

హైదరాబాద్,(ప్రజామంటలు): వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు తాత్కాలికంగా వెన కడుగుపడింది. దీనిపై పునరాలోచనలో కేంద్రం ఉంది. ప్రైవేటీకరణను అడ్డుకుని బిడ్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీ కరణపై కేంద్రం వెనుకడుగు వేసింది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీక రణపై ముందుకు వెళ్లడం లేదని కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు ప్లాంట్ పని చేసే ప‌క్రియ జరుగుతోందని కేంద్రమంత్రి ప్రకటించారు. ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘా లతో చర్చిస్తామన్నారు. ఈ ప్రక టనపై రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందిం చారు.విశాఖ ఉక్కుపై గట్టిగా మాట్లాడింది మన కేసీఆరే అని స్పష్టం చేశారు.మేం తెగించి కొట్లాడాం కాబట్టే విశాఖ ఉక్కు ప్రయివేటీ కరణపై కేంద్రం వెనక్కి తగ్గిందన్నారు.



# దేశంలోనే ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం

### పెరగనున్న పర్యాటక ప్రాధాన్యం

### నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

### హాజరవుతున్న ప్రకాశ్ అంబేడ్కర్

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు): భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక తత్వవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహా విగ్రహం ఆవిష్కరణ కార్యక్ర మం నేడు అట్టహాసంగా ప్రారంభం కానుంది. దీనికి అంబేద్కర్ మనవడు ప్రకాశ్ యశ్వంత్ అంబేద్కర్ హాజరవు తున్నారు. సిఎం కెసిఆర్ చేతులమీదుగా దీనిని ప్రారంభించనున్నారు. దీంతో నెక్లెస్ రోడ్డు పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందనుంది.ప్రారంభ ఘట్టం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నట్టు అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ యశ్వంత్ అంబేద్కర్ తెలిపారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ఏర్పాటు చేస్తున్న దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ మహా విగ్రహావిష్కరణ ఘట్టం చరిత్రలో సువర్ణాధ్యాయమని అభివర్ణించారు. అంబేద్కర్ ఆశయాలకు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా తెలంగాణ నూతన సచివాలయం నిర్మాణం అత్యంత శోభాయమానంగా జరుగుతు న్నదని కొనియాడారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని సీఎం కే చంద్రశేఖర్‌రావు తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. దళితుల అభ్యున్నతికి కేసీఆర్ సర్కారు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకోని గొప్ప నిర్ణయాన్ని కేసీఆర్ సర్కారు తీసుకొన్నది. ఆచరణలో కూడా చేసి చూపించింది. ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున నిలిచి వివక్షకు గురైన దళిత సమాజోద్ధరణకు అంబేద్కర్ సాగించిన కృషిని భవిష్యత్తు తరాలు గుర్తుంచుకొనేలా ఆయనకు 125 అడుగుల మహా విగ్రహాన్ని నిర్మించతల పెట్టడం గొప్ప విషయం.

మిగతా... 2లో

## నేడు భారీ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

### నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, ఏప్రిల్13 (ప్రజామంటలు): హైదరాబాద్ నగరంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణను పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ప్రాంతంలో ట్రాఫిక్ నిబంధనలు పెట్టారు. ఐమాక్స్, నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్ , ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ దారి మళ్లించారు. అలాగే నెక్లెస్ రోడ్, సెక్రటేరియట్

మిగతా... 2లో

## చీమలపాడు పేలుడు ఘటన దురదృష్టకరం



- నిమ్స్‌లో బాధితులకు మంత్రి కేటీఆర్ పరామర్శ
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు వినతి
- అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి ప్రకటన

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజామంటలు): ఖమ్మం జిల్లా చీమలపాడు అగ్నిప్రమాద ఘటన దురదృష్టకర మని, ఈ ఘటనలో బాధితులకు అండగా ఉంటా మని మంత్రి కెటిఆర్ అన్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ పరామర్శించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన నలుగురు బాధితులు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గురువారం ఉదయం మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి నిమ్స్‌కు చేరుకున్న మంత్రి కేటీఆర్.. బాధితులను పరామర్శిం చారు. నలుగురి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉందని డాక్టర్లు మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మీడియాతో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. చీమలపాడు ఘటన దురదృష్టకరమని చెప్పారు. ప్రమాదంలో కుట్ర కోణం ఉందో.. లేదో దర్యాప్తులో తేలుతుందన్నారు. ఇప్పటికే మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని చెప్పారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైదులను కోరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామన్నారు. ఏప్రిల్ 12న ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులోని ఒక గుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న సభా ప్రాంగణానికి కొద్ది దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనపై సీఎం కేసీఆర్ తీవ్ర ది గ్భాంరతి, విచారం వ్యక్తం చేశారు. ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కి, చీమలపాడులో ఉన్న ఎంపీ నామా నాగేశ్వర్‌రావుకు ఫోన్లు చేసి వివరాలు తెలుసు కున్నారు. మృతులకు టుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, అండగా ఉంటామని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి

మిగతా... 2లో



## అవినీతిపై పోరాటానికే బిజెపిలో చేరుతున్నా

### . మోడీతోనే కేసీఆర్ అరాచక పాలన అంతం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య అవగాహన ఉంది

### నడ్డా సమక్షంలో పార్టీలో చేరిన ఏలేటి మహే శ్వరరెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్13(ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే తెలంగాణలో అరాచక పాలనకు అంతం అవుతుందని బిజెపిలో చేరిన ఏలేటి మహే శ్వరరెడ్డి చెప్పారు. మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని తెలిపారు. కేసీఆర్ అరాచక పాలన అంతం చేయటం బీజేపీకే సాధ్యమని, అందుకే తాను బీజేపీలో చేరానని తెలిపారు. కొంతకాలం నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి అడుగులు వేస్తున్నాయని, రెండు పార్టీలు కూడా కలిసికట్టుగా పని చేస్తున్నాయన్నారు. అవినీతిపై పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ.. నిస్తేజంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు ఉంటుందని కొందరు సీనియర్స్ అంటే.. పొత్తు లేదని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారని.. క్లారిటీ, నిబద్దత లేదని.. అంతా గందరగోళంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని.. పార్టీ వాళ్లు వ్యాఖ్యలు చేస్తూ.. కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.పార్టీ మారుతున్నారంటూ వచ్చిన వార్తలకు కాంగ్రెస్ సీనియర్ నేత ఏలేటి

మిగతా... 2లో

## దళితుల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల

### - సీఎం కేసీఆర్‌కు లేఖ రాసిన సిఎల్పీ నేత భట్టి

మంచిర్యాల,ఏప్రిల్13(ప్రజా మంటలు): దళితుల సంక్షేమంపై సీఎం కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.ఏ రోజు అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారా అని ప్రశ్నించారు. ప్రతి ఏటా అంబేద్కర్‌ను అవమానించారని మండిపడ్డారు.దళిత గిరిజనులను



మోసం చేసే ప‌క్రియ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తేనే సీఎం కేసీఆర్‌కు దళితులు గుర్తుకు వస్తారని భట్టి విక్రమార్క అన్నారు. గొర్రెల స్కీం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో మరోసారి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం పాదయాత్ర శిబిరం నుంచి సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. వెట్టి చాకిరి కింద గ్రామాల్లో ఇచ్చిన భూములని కేసీఆర్ ప్రభుత్వం లాక్కుందని ఆరోపించారు.

ఫార్మాసిటీ పేరుతో 7 వేల ఎకరాలు దళిత గిరిజనుల వద్ద నుంచి గుంజుకున్నారని మండి పడ్డారు. దళితులకు,గిరిజనులకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించకుండా అవమాన పరిచింది నిజం కాదా అని ప్రశ్నించారు 2014లో విగ్రహం పెడతా అని చెప్పిన కేసీఆర్..ఇప్పుడు ఆవిష్కరిస్తున్నా రన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే భయంతోనే విగ్రహం ఏర్పాటు చేశారని చుర కలంటించారు.

మిగతా... 2లో

## పదివేలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్13(ప్రజా మంటలు): దేశంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా కేసులు వేలల్లో నమోదు అవుతుండగా, నేడు అవి ఏకంగా 10వేలకు పైగా పెరిగాయి. భారతదేశంలో ఈరోజు 10,158 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో నిన్నటి కంటే 30శాతం కేసులు పెరగడంతో ఆందోళన కలిగించే అంశం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో ఇప్పుడు యాక్టివ్ కేసుల సంఖ్య 44,998కి పెరిగింది. దేశంలో నమోదైన మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 4,42,10,127కి చేరుకుంది. దేశంలో ఫోర్త్ వేవ్ తప్పదు అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వాలు సూచిస్తు న్నాయి. రాబోయే 10-12 రోజులలో కేసులు పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.






## ప్రభుత్వ ఖాళీల భర్తీకి కేంద్ర ప్రభుత్వం కృషి

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

### రాష్ట్రీయ్ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు): ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం అవతరించాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. యువత తమ మేధస్సు ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చేసు కోవాలన్నారు. గురువారం సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్రీయ్ రోజ్‌గార్ మేళాలో కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నామని..కానీ 12 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వెల్లడించారు.యువశక్తి సామర్థ్యాన్ని వినియోగించు కోవడానికి కృషి

మిగతా... 2లో

## ప్రజానాడి




## ప్రకాశ్ అంబేడ్కర్‌కు ఘనంగా స్వాగతం

హైదరాబాద్,ఏప్రిల్13 (ప్రజామంటలు): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముని మనువడు ప్రకాశ్ అంబేద్కర్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ప్రకాశ్ అంబేద్కర్‌కు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్క రణలో ప్రకాశ్ అంబేద్కర్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విశ్వ వ్యాప్తంగా గుర్తుండిపోతుం దన్నారు. కేసీఆర్ లాంటి నాయకులు దేశానికి అవసరమని వివరించారు.



## మైనార్టీలను ఎన్‌కౌంటర్లలో లేపేస్తున్నారు

### హైదరాబాద్ ఎంపి ఓవైసీ ఆక్రోశం

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు): మైనార్టీల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. బీజేపీ మతం పేరుతో ఎన్ కౌంటర్లు చేస్తోందని ఆరోపించారు. రాజస్థాన్ కు చెందిన జునైద్, నసీర్లను చంపిన వారిని బీజేపీ ఎందుకు ఎన్ కౌంటర్ చేయడం లేదని ప్రశ్నించారు.



బుల్లెట్లతో న్యాయం చేస్తామని నిర్ణయించినప్పుడు ఈ కోర్టులు దేనికని ప్రశ్నించారు. న్యాయ స్థానాలను మూసి వేయం డన్నారు. మైనార్టీ విద్యార్థు లకు స్కాలర్ షిప్‌ల విష యంలో కేంద్రం ఆంక్షలు విధి స్తోంద న్నారు. చట్టపరమైన పరిపాలనను నిర్వీర్యం చేయాలను చూస్తున్నారని విమర్శించారు. మజ్లిస్ సేవకుడిగా అసదుద్దీన్ ఒవైసీ ఉండేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటానన్నారు.

# గేర్ మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్

న్యూఢిల్లీ ఏప్రిల్ 13,(ప్రజా మంటలు):
బీహార్ ముఖ్యమంత్రి, జేడియూ అధినేత నితీశ్ కుమార్ గేర్ మార్చారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను కలుసుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాల ఐక్యత గురించి చర్చించారు. కేంద్రంలో బలంగా ఉన్న నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిలువరించాలంటే ప్రతిపక్షాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఇద్దరూ చర్చించినట్లు సమాచారం. ప్రతిపక్షాలు కలిసి కట్టుగా ఉంటూ కేంద్రం నుంచి మోదీ సర్కారును సాగనంపాలని నిర్ణయించినట్లు సమావేశానంతరం కేజ్రీవాల్, నితీశ్ చెప్పారు.కేజ్రీవాల్ మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. బీజేపీకి ధీటైన జాతీయ ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీదేనని కేజ్రీవాల్ విశ్వాసం.

ఇదే విషయాన్ని ఆయన అనేక వేదికలపై ప్రకటించారు. ఇప్పటికే ఆప్ ఢిల్లీ, పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించి, గోవా, గుజరాత్‌లో ఉనికి చాటుకుని జాతీయ పార్టీ హోదా కూడా పొందింది. ప్రతిపక్షాలకు కాంగ్రెస్ నేతృత్వం అనే అంశంపై కేజ్రీవాల్ నితీశ్‌తో ఏకీభవించే అవకాశాలు తక్కువేనని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.అంతకు ముందు నితీశ్ ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (ఢిల్లీ నివాసానికి వెళ్లారు. అప్పటికే అక్కడకు చేరుకున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వీరికి స్వాగతం పలికారు. అనంతరం అందరూ గ్రూప్ ఫొటోలు దిగారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాల మధ్య ఐక్యతను సాధించడంపై చర్చించారు. కాంగ్రెస్ అనుకూల పార్టీలతో పాటు కాంగ్రెసేతర పార్టీలను కూడా సంప్రదించాలని నిర్ణయించారు. ప్రధాని అభ్యర్థి ఎవరనేదానికన్నా, ప్రతిపక్షాలన్నింటినీ ఒకేతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా చర్చలు సాగినట్లు సమాచారం.బీహార్‌లో ప్రస్తుతం జేడియూ-ఆర్జేడీ-కాంగ్రెస్ మహాఘట్‌బంధన్ సంకీర్ణ సర్కారు కొనసాగుతోంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 74, జేడియూ 43 స్థానాల్లో గెలుపొందగా ఆర్జేడీ 75 స్థానాల్లో, కాంగ్రెస్ 19 చోట్ల, ఇండిపెండెంట్లు 31 మంది గెలిచారు. 2015 ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 21 చోట్ల అదనంగా గెలవగా, జేడియూ 28 చోట్ల ఓడిపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడియూ-బీజేపీ ఎన్డీయే సర్కారును ఏర్పాటు చేశాయి. అయితే ఆ తర్వాత కొంత కాలానికి 2022 ఆగస్ట్‌లో నితీశ్ బీజేపీకి



గుడ్‌బై చెప్పి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు.2024 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి నితీశేనని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాహుల్ ప్రధాని అభ్యర్థిత్వానికి మద్దతు కూడా ఇచ్చారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. రాహుల్‌పై అనర్హత వేటు పడటంతో కాంగ్రెస్ తరపున ప్రధాని అభ్యర్థి ఎవరనేది తేలాల్సి ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వాన్ని ఇష్టపడని అనేక పార్టీలు న్నాయి. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే యూపిఏలో కొనసాగుతు న్నారు. ఎన్సీపీ, ఉద్ధవ్ శివసేన ఇప్పటికే కాంగ్రెస్ కూటమిలోనే ఉన్నాయి. స్టాలిన్ కూడా యూపిఏ భాగస్వామిగానే ఉన్నారు. బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ దాదాపు అన్ని కూటములకూ దూరంగా ఉన్నారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వైఖరి ఈ ఏడాది ఆఖరులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టి స్పష్టమౌతుంది. ఇక మమత పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్‌కు దాదాపు ఉనికి లేకుండా చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ గెలిచేసరికి బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్‌కు సహకరించడం వల్లే కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని, భవిష్యత్తులో తాను కాంగ్రెస్‌తో చేతులు కలపబోనని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలన్నీ ఎవరికి వారే అన్నట్లుగా ఉండటంతో ముందు నితీశ్‌కు అనేక సవాళ్లు ఎదురు కానున్నాయి. అయితే సుదీర్ఘమైన అనుభవమున్న నేతగా, క్లీన్ ఇమేజ్ ఉన్న నేతగా పేరుండటంతో తన చరిస్మాతో విపక్షాలన్నింటినీ నితీశ్ ఏకతాటిపైకి తెస్తారని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.



## టీ ప్రైడ్ ద్వారా ప్రోత్సాహకాలు, అవార్డులు

### - అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు): తెలంగాణ దళిత పారిశ్రామికవేత్తలు దేశానికే ఆదర్శంగా ఎదగాలని మంత్రి కెటిఆర్ సూచించారు. దళితులు ఆర్థికంగా ఎదుగుతుంటే ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్ బేగంపేటలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు టీ ప్రైడ్ ద్వారా ప్రోత్సాహకాలు, అవార్డులు అందజేశారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..తెలంగాణ ఏదైతే ఆచరిస్తుందో..దేశం అనుసరిస్తున్నదని అన్నారు. తెలంగాణ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీకొడుతున్నదని చెప్పారు. రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలను కేంద్రం కాపీ కొట్టిందన్నారు. రాష్ట్రంలో దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందని చెప్పారు. అందరికీ ఒకే ఓటు హక్కు ఉండాలని బాబాసాహెబ్ ఆలోచించారని తెలిపారు. ఆయన ముందుచూపుతో స్త్రీలకు పురుషులతో సమానంగా ఓటు హక్కు వచ్చిందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని బోధించే మతమే తనకు ఆదర్శమని చెప్పారని వెల్లడించారు. దళితబంధు వంటి పథకాలను ప్రవేశపెట్టాలంటే సీఎం కేసీఆర్ లాంటి దమ్మున్న నాయకుడికే సాధ్యమన్నారు. దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని, పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని చెప్పారు. దళితబంధు యూనిట్లను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని సూచించారు. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు ఊహించనంతగా పెరిగాయన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత భూముల ధరలు విపరీతంగా పెరిగాయని చెప్పారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టయిన కాళేశ్వరాన్ని నాలుగేండ్లలోనే నిర్మించుకు న్నామని మంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక నదినే మలిపామన్నారు. ప్రాజెక్టు నీటితో రిజర్వాయర్లు కళకలాడుతుంటే విపక్ష నేతలకు కనిపించడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ఎన్నో కుట్రలు చేశాయన్నారు. సీఎం కేసీఆర్ మొండిగా ముందుకెళ్లి నాలుగేండ్లలోనే ప్రాజెక్టును పూర్తిచేశారని తెలిపారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని చెప్పారు. కుల, మత భేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పోతేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

## పరువు నష్టం కేసులో రాహుల్ పిటిషన్

### సూరత్ సెషన్స్ కోర్టులో విచారణ

గాంధీనగర్,ఏప్రిల్13(ప్రజా మంటలు): పరువునష్టం కేసులో తీర్పును సవాలు చేస్తూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై సూరత్ సెషన్స్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. న్యాయమూర్తి తప్పుదారి



పట్టించారని రాహుల్ తరపు న్యాయవాది ఆర్.ఎస్.చీమా కోర్టులో తన వాదన వినిపించారు. రాహుల్ వయనాడ్ నుండి రికార్డు ఓట్ల తేడాతో విజయం సాధించారని పేర్కొన్నారు. దోషిగా నిర్ధారించడంతో లోక్‌సభ ఆయనపై అనర్హత వేటు వేసిందని, అది కోలుకోలేని నష్టాన్ని, తీవ్రమైన గాయాన్ని మిగిల్చిందని అన్నారు. బాధిత వ్యక్తి మాత్రమే ఫిర్యాదు చేయగలరని పేర్కొన్నారు. రాహుల్ ప్రసంగం సందర్భోచితంగా మాట్లాడిందే తప్ప పరువునష్టం కలిగించేది కాదని, ఆ సందర్భాన్ని పక్కన పెట్టి భూతద్దంలోంచి చూస్తే తప్ప అది పరువు నష్టం కలిగించేదిగా కనిపించదని అన్నారు. దేశ ప్రధానిని తీవ్రంగా విమర్శించినందుకు ఆయనపై కేసు పెట్టారని, న్యాయమూర్తి విచారణను తప్పుదారి పట్టించారని, కఠినమైనదని, అన్యాయమై నదని అన్నారు. ఫిర్యాదు దారు పూర్ణేష్ మోడీ స్వస్థలాన్ని కూడా న్యాయవాది ప్రస్తావించారు. రాహుల్ కోలార్‌లో ప్రసంగం చేశారని, గుజరాత్‌లో ఉన్న పూర్ణేష్ మోడీకి వాట్సప్‌లో షేర్‌చేశారని అన్నారు. ఉదయం 11.51 గంటలకు రాహుల్‌ను దోషిగా ప్రకటించారని, అరగంటలో విచారణ పూర్తి చేసి కఠినమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ట్రయల్ కోర్ట్ మిమ్మల్ని సుప్రీంకోర్టు హెచ్చరించలేదా అని అన్నారని, దానికి తాను షాక్ అయ్యానని రాహుల్ న్యాయవాది చీమా పేర్కొన్నారు. మీరు పొగరుబోతులని, ఏదీ అర్థం చేసుకోలేకపోతున్నారని న్యాయమూర్తి అన్నారని చెప్పారు. 'చౌకీదార్ చోర్' వ్యాఖ్యలపై సుప్రీంకోర్టుకు రాహుల్ క్షమాపణలు చెప్పారని అన్నారు. అయితే ఇది జరిగింది 2019 నవంబర్‌లో అయితే.. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యలు 2019 ఏప్రిల్ జరిగాయని అన్నారు. అంటే ఫిర్యాదుదారు తనను అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించిందని చెప్పిన విచారణలపై న్యాయమూర్తి ఎలా ఆధారపడతారని చీమా వాదించారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ బహుళ అంతస్థులు

### నిబంధనలకు విరుద్ధంగా సర్కార్ అనుమతులు

### కేసీఆర్ ధనదాహానికి హైదరాబాద్‌కు ముప్పు

### వరుసగా రెండోరోజూ రేవంత్ విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్13(ప్రజా మంటలు): హైదరాబాద్ కెబిఆర్ పార్క్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థులకు కెసిఆర్ సర్కార్ అనుమతులు ఇవ్వండ ద్వారా పర్యావరణాన్ని దెబ్బతీసిందని, స్వలాభ ం కోసం ఇలాంటి పనులు చేసిందని కేసీఆర్ సర్కారు పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మల్కాజ్ గిరి కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వరుసగా రెండోరోజూ ఆయన మీడియా సమావేశంలో ఈ అరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ధనదాహంతో 15 అంతస్తుల నిర్మాణానికి అనుమతించిందని, భూమి లోపల 3 అంతస్తులు, పైన 12 అంతస్తులకు అనుమతించారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనవి రాజకీయ విమర్శలు కాదని.. నగర భవిష్యత్ కోసమే తన తపన అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కల్వకుంట్ల కుటుంబ స్వార్థానికి నగరం బలవుతోందని, నిజాం కాలం నాటి భవనాలను కూల్చేందుకు ఎందుకు అనుమతి ఇస్తున్నారని, యువరాజును ప్రసన్నం చేసుకునేందుకు అక్రమ సంపాదన, కేబీఆర్ పార్క్‌లో ఒక పువ్వు తెంపినా శిక్షించే చట్టాలు ఉన్నాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణకు తలమానికం కేబీఆర్ పార్క్ అని, కేబీఆర్ పార్క్‌లో నెమళ్లతో పాటు ఎన్నో వన్యజీవులు ఉన్నాయని రేవంత్‌రెడ్డి చెప్పారు. కేబీఆర్ పార్క్ దగ్గర భారీ హోటల్ నిర్మాణానికి అనుమతించారని, భారీ కట్టడాలతో పర్యావరణం, వన్యప్రాణులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కేబీఆర్ పార్క్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వారసత్వ సంపదగా గుర్తించిందని, 2006లో ఫైవ్ స్టార్ హోటల్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించిందని,పర్యాటకుల కోసం కాంగ్రెస్ ఈ ప్రతిపాదన చేసిందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. 3 అంతస్తుల నిర్మాణం కోసమే కాంగ్రెస్ అనుమతి ఇచ్చిందని, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని భారీ అంతస్తులకు అనుమతి ఇవ్వలేదని రేవంత్ రెడ్డి తెలిపారు.

## చీమలపాడు పేలుడు ఘటన దురదృష్టకరం

**మొదటి పేజీ తరువాయి..**
రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. దీంతోపాటు నామా ముత్తయ్య ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు మరో రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం



చేస్తామని ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున సాయం అందిస్తానని ఎమ్మెల్యే రాములునాయక్ తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీమలపాడుశివారులో బుధవారం వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. అప్పటికే ఎంపీ నామా నాగేశ్వరరావుతోపాటు ఇతర నాయకులు సభాస్థలికి చేరుకున్నారు. నిర్వాహకులు ఒక్కో ప్రజాప్రతినిధిని వేదిక మీదికి ఆహ్వానిస్తుండగా ప్రాంగణానికి సమీపంలోని ఓ పూరి గుడిసెలో పేలు డు శబ్దం వచ్చింది. పటాకులు గుడిసెలో పడటంతో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు ఎగిసిపడ్డాయి. మంటల కారణంగా తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులు హాహాకారాలు చేశారు.ఈ ప్రమాదంలో ఇదే గ్రామానికి చెందిన 5వ వార్డు సభ్యుడు ఆజ్మీరా మంగు (38), నరాటి వెంకన్న,స్టేషన్ చీమలపాడుకు చెందిన బానోత్ రమేశ్ (37), తవిసిబోడుకు చెందిన తేజావత్ భాస్కర్, వెంకిట్యాతండాకు చెందిన ఆంగోత్ కుమార్, గేట్ రేలకాయలపల్లికి చెందిన ధరంసోత్ లక్ష్మణ్(53), హెడ్ కానిస్టేబుల్ నవీన్‌కు తీవ్ర గాయాలయ్యాయి.గేట్ కారేపల్లికి చెందిన తేళ్ల శ్రీనివాసరావు, లలెందు పట్టణానికి చెందిన బండి రా మారావుకు స్వల్పగాయాలయ్యాయి. ఎమ్మెల్యే రా ములునాయక్, ఎంపీ నామా, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అప్రమత్తమై కార్యకర్తలు, స్థానికుల సాయంతో క్షతగాత్రులను నాలుగు పోలీస్ వాహనాల్లో ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ ఆజ్మీరా మంగు, బానోత్ రమేశ్, ధరంసోత్ లక్ష్మణ్ మృతిచెందారు.

## దేశంలోనే ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం

**మొదటి పేజీ తరువాయి..**
ఈ నిర్ణయంతో కేసీఆర్ దళిత పక్షపాతి అనే విషయం మరోసారి రుజువైంది. కొత్తగా నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం, ఆ భవనం సమీపంలోనే మహా విగ్రహాన్ని నిర్మించడం.. అంబేద్కర్ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలన్న మహోన్నత



ఆశయంలో భాగంగా గుర్తించాలి. దేశంలోనే అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేసి బాబాసాహెబ్‌కు కేసీఆర్ మహా గౌరవాన్ని కల్పించారు. కేసీఆర్ నిర్ణయాన్ని ఇప్పుడు యావత్తు దేశం అభినందిస్తున్నది. అంబేద్కర్ కేవలం ఒక కులానికో, మతానికో పరిమితమైన వ్యక్తి కాదు. దేశంలోని 140 కోట్ల మంది ఆత్మగౌరవానికి ప్రతీక. దళితుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించింది. ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా, రాజకీయంగా దళితుల అభ్యున్నతికి కేసీఆర్ అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. దళితబంధు, డాక్టర్ అంబేద్కర్ విద్యానిధి పథకం, దళిత వాడలకు ఉచిత విద్యుత్తు కనెక్షన్లు, ప్రీమెట్రిక్ ఆర్థిక సాయం, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్, ఎస్సీ హాస్టళ్లు, స్వయం ఉపాధికి ఆర్థిక ప్రోత్సాహం, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఇలా.. దళితుల కోసం తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన ప్రతీ పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.

## ప్రభుత్వ ఖాళీల భర్తీకి కేంద్ర ప్రభుత్వం కృషి

**మొదటి పేజీ తరువాయి..**
చేస్తున్నామన్నారు.ఎడ్యుకేషన్ పాలసీలో విప్లవాత్మక మైన మార్పులు తెస్తున్నామని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు.ఏ పార్టీ అధికారంలో ఉంటుందనేది ముఖ్యం కాదు..వ్యవస్థలు ముఖ్యమని తెలిపారు. 2040 నాటికి ప్రపం చాన్ని శాసించే స్థాయికి చేరాలని అభిప్రాయపడ్డారు. డిఫెన్స్, వైద్య రంగాల్లో ఎగుమతులు చేసే స్థాయిలో ఉన్నామ న్న కిషన్ రెడ్డి..ఈ ఏడాది దేశంలో 31 కోట్ల సెల్ ఫోన్స్ మన దేశం ఉత్పత్తి చేసి ఇతర దేశాలకు ఎగమతి చేస్తున్నా మని పేర్కొన్నారు. దేశానికి అన్ని రంగాల్లో పెట్టుబడులు రావాల్సివుందన్నారు.తెలంగాణలో రూ.1 లక్ష నాలుగు వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులను అభివృద్ధి చేసుకున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ నెట్ ద్వారా ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారాయన. సిఫార్సులకు తావులేకుండా ట్రాన్స్‌ఫరెన్స్‌గా ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ జరిగిందని స్పష్టం చేశారు.కొంత మంది ముఖ్యమంత్రులు సచివాలయానికి కూడా రారు..ప్రధాని మోడీ మాత్రం ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేశారని వ్యాఖ్యానించారు

## నేడు భారీ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**మొదటి పేజీ తరువాయి..**
ఐమాక్స్ ప్రాంతాల్లోని హోటళ్లు మూసివేశారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసుల సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి తరలిరానున్న వేలాది మంది ప్రజల సమక్షంలో నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆవిష్కరించనున్నారు. అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారత రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో విగ్రహావిష్కరణ సందర్భంగా పూలవర్షం కురిపిస్తారు. విగ్రహావిష్కరణలో భాగంగా భారీ క్రేన్‌తో విగ్రహానికి ఉన్న తెరను తొలగించి గులాబీలు, తెల్లటి పుష్పగుచ్ఛాలు, తమలపాకులతో చేసిన భారీ దండతో మాల వేయనున్నారు. వారి సంప్రదాయ పద్ధతిలో జరిగే వేడుకకు బౌద్ధ సన్యాసులను మాత్రమే ఆహ్వానిస్తారు.

## అవినీతిపై పోరాటానికే బిజెపిలో చేరుతున్నా..

**మొదటి పేజీ తరువాయి..**
మహేశ్వర్ రెడ్డి తెరదించారు.గురువారం ఢిల్లీలోజేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకుముందు.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ తరుణ్ చుగ్‌తో మహేశ్వర్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆయన వెంట రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్, ఈటెల రాజేందర్ ఇతర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వంపై తరుణ్ చుగ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ అరాచక పాలన అంతం.. ప్రధాని నరేంద్ర మోడీ వల్లే సాధ్యం అని చెప్పారు. మహేశ్వర్ రెడ్డి చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ కోసం కష్టపడి పని చేశారని బండి సంజయ్ చెప్పారు.జేపీ నడ్డా సమక్షంలో మహేశ్వర్ రెడ్డి పార్టీలో చేరడం సంతోషం గా ఉందన్నారు. బీజేపీలో ఆయనకు సరైన ప్రాధాన్యత ఇస్తామన్నారు.తెలంగాణలో నియంతపాలన పోవాలని, పేదల రాజ్యం, రామ రాజ్యం రావాలన్నారు.మోడీ నాయకత్వంలో కేసీఆర్ అవినీతి పాలనా అంతం అవుతుందన్నారు. అందరం కలిసి బీజేపీ బలోపేతానికి



కృషి చేస్తామని చెప్పారు. నిర్మల్‌లోనే కాకుండా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతాలను మహేశ్వర్ రెడ్డి ప్రభావితం చేయగలరని తెలిపారు.

# సుఖేశ్ ఎవరో నాకు తెలియదు

### ఫేక్ ఛాట్‌పై దుష్ప్రచారం తగదు

### కొన్ని మీడియా సంస్థలు దిగజారి ప్రవర్తన

### కేసీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే కుట్రలు

### ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు): సీఎం కేసీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకే తనపై దాడికి పాల్పడుతున్నా రని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానిం చారు. ఫేక్ చాట్‌లతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. ఆర్థిక నేరగాడు సుఖేశ్‌తో తనకు ఎలాంటి పరిచయం లేదని కవిత స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్‌కు ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక పోతున్నారన్నారని విమర్శించారు. ఓ ఆర్థిక నేరగాడు ఒక అనామక లేఖను రిలీజ్ చేస్తే దానిని పట్టుకుని కొందరు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఆ లేఖను పట్టుకుని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఈసీకి లేఖ రాయడం, బీజేపీ టూల్ కిట్‌లో భాగంగానే పనిగట్టుకుని సోషల్ మీడియాలో బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రభుత్వం మీద, బీఆర్ఎస్ పార్టీ మీద, మరీ ముఖ్యంగా నా మీద ఉద్దేశపూర్వకంగా కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పొందుతున్న ప్రజాదరణను, కేసీఆర్ జాతీయ స్థాయి కార్యాచరణను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తెలంగాణ వ్యతిరేకులు మీడియా సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని పేపర్లు, టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ మీడియాల ద్వారా పనిగట్టుకొని బీఆర్ఎస్ పార్టీ మీద ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నాయని కవిత తెలిపారు. పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో బురదజల్లే కార్యక్రమాన్ని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. అసలు సుఖేష్ చంద్రశేఖర్ అనే వ్యక్తితో నాకు పరిచయం కూడా లేదన్నారు. అతనెవరో కూడా నాకు తెలియదు. కానీ వాస్తవాలను ఏవి పట్టించుకోకుండా, కొన్ని మీడియా సంస్థలు అత్యుత్సాహంతో, పనిగట్టుకొని తప్పుడు వార్తలు ప్రచురించాయి. ఇదివరకు నా మొబైల్ ఫోన్ల విషయంలో కూడా ఇలాగే తొందరపడి వార్తలు రాసి తరువాత తోక ముడిచారు. మళ్లీ ఇప్పుడు క్రిమినల్ సుఖేష్‌ను పావుగా వాడుకొని తెలంగాణ ప్రభుత్వాన్ని, బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ వారి కుటుంబ సభ్యులను బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పాత్రికేయులు కనీస విలువలు పాటించకపోవడం అత్యంత బాధాకరం. రాజకీయ ఎజెండాలో మీడియా సంస్థలు కూడా పావుగా మారడం, బీఆర్ఎస్ పార్టీపై అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేయడం చూస్తే ఎన్నికల ఏడాదిలో మరెంతో దిగజారి వార్తలు ప్రసారం చేస్తారు అని తెలంగాణ సమాజం గ్రహించాలి.. జాగ్రత్త పడాలి అని కవిత సూచించారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులు.. పాలు ఏంటో, నీళ్లేంటో తెలిసిన చైతన్య జీవులు. నిజం నిలకడ మీద తెలుస్తుంది. కేసీఆర్ మీద కక్షతో, అన్ని రంగాల్లో తెలంగాణను దేశంలో ముందు వరుసలో నిలిపిన బీఆర్ఎస్ ప్రభుత్వం మీద ఈర్ష్యతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని తెలంగాణ సమాజం తప్పకుండా తరిమి కొడుతుంది.



నా మీద బురదజల్లే వార్తలకు కొన్ని మీడియా సంస్థలు ఇచ్చిన అగ్ర ప్రాధాన్యత, దమ్ముంటే, నిజాయితీ ఉంటే నా వివరణకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. తెలంగాణ బిడ్డలం తలవంచం.. తెగించి కొట్లాడుతాం.. అని కవిత ప్రకటన విడుదల చేశారు.

# గోదాం నిర్మాణానికి భూమి పూజ

**రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండల రామోజిపెట్ గ్రామంలో పాక్స్ గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, టిఎస్‌సిఏబి ఛైర్మెన్ కొండూరు



రవీందర్ రావు, గ్రంధాలయ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశ్విని, ఎంపీపీ సంధ్యారాణి, సర్పంచ్ రమాదేవి, పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, కేడీసీసీ ఉపాధ్యక్షులు రమేష్, కేడీసీసీ సభ్యులు రాంచందర్ రావు, ఎంపీటీసీ మహేష్, మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, స్కిల్ డెవలప్మెంట్ తరగతులు

**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జిల్లా ఏబివిపి ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్ డెవలప్మెంట్ స్కిల్ ఉచిత కోచింగ్. జగిత్యాల జిల్లా కేంద్రాల్లో గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో




ఏర్పాటు చేసిన సమావేశంలో నగర అధ్యక్షులు ముత్యాల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకోనున్న మరియు ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్ డెవలప్మెంట్ స్కిల్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అందుకు గాను ఈ కోచింగ్ ఈనెల ఏప్రిల్ 17 నుంచి మే 15 వరకు దాదాపు నెల రోజుల పాటు అనుభవ అజ్ఞులైన ఉపాధ్యాయుల బృందంచే నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# కొమురం భీమ్ విగ్రహావిష్కరణ

**రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** రాయికల్ మండల జగన్నాథ్ పూర్ గ్రామంలో ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడైన



గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ కొమురం భీమ్ విగ్రహా ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ లు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి జెడ్పిటిసి అశ్విని మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐకెఎస్ ఆవిర్భావ స్ఫూర్తితో మరో రైతాంగ పోరాటానికి సిద్ధమవుతాం

**జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో రైతాంగ పోరాటానికి సిద్ధంకావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం




ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, రాములు, కోయల్ కార్ సాయి ప్రకాష్ కోయల్ కార్ కృష్ణ, అంజయ్య, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్య (అయ్యనార్) విగ్రహం దొరికింది

● డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** తెలంగాణలో అయ్యనార్ ఆరాధన గతంలో జరిగినట్లు తెలిపే తొలి చారిత్రక ఆధారం గత ఐదారు సంవత్సరాలుగా కనిపించకుండా పోయింది. ఇందుకోసం చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి పురావస్తు శాఖకు లేఖ రాశారు. పోలీస్ డిపార్ట్మెంట్ కు ఫిర్యాదు చేశారు.



గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. చివరకు పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి స్థానిక గ్రామస్తులతో కలిసి తన క్షేత్ర పరిశోధనలో అయ్యనార్ ఆచూకీ కనుగొన్నారు. ఈ విషయం జనగామలో గురువారం తెలిపారు. తెలంగాణలో అయ్యనార్ ఆరాధన పై చరిత్రకారులలో పెద్ద చర్చ కొనసాగుతూ వస్తోంది. ప్రకాశం జిల్లా బైరవకోన జలపాతం, చిత్తూరు జిల్లాలోని మల్లం దేవాలయం లోనూ అయ్యనార్ విగ్రహాలు కనిపించాయి. తాజాగా జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నేలపోగుల గ్రామంలోనూ డిస్కవర్మన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అయ్య విగ్రహంను వెలుగు లోకి తెచ్చారు. భారతదేశంలో తమిళనాడు కేరళలో కనిపించే అయ్యనార్ ఆరాధన తెలంగాణలోనూ ఉన్నట్లు తెలిపే తొలి చారిత్రక ఆధారంగా ఎల్లంల గ్రామ శిల్పం చరిత్రలో నిలిచింది. తమిళనాడు కేరళలోని అయ్యనార్ ని తెలంగాణలో "అయ్య" గా కొలుచుకుంటున్నారు. గతంలో ఇక్కడ అయ్యల కుంట కుంట ఉండగా నేడది పూడ్చివేసి సాగు చేస్తున్నారు. అయ్య దేవాలయం గుప్తనిధుల త్రవ్వకాలలో కూల్చివేశారు. ఆలయం ముందుండే పెద్ద పెద్ద టెర్రకోట మట్టి బొమ్మలు కాలగర్భంలో కలిసిపోయాయి. దేవాలయానికి సంబంధించిన మాన్యపు భూములు వ్యక్తుల పేరిట క్రమబద్ధీకరించబడ్డాయి. దట్టమైన పొదల్లో అయ్య విగ్రహం , పాదాల బండ ,దేవాలయ స్తంభాలు ఉండేవి. ఈ ప్రాంతం సైతం సాగులోకి తీసుకురావడంలో భాగంగా ఆలయ శిథిలాలను సమీపంలోని కాలువ గట్టు మట్టి



కట్టపై చేర వేశారు. దీంతో గత ఐదారేళ్లుగా ఎవరికి కనిపించకుండా పోయింది. కుల మతాలు లేని కాలంలో తొలి పురుష దైవ ఆరాధనగా అయ్య ఆరాధన ప్రసిద్ధి ఎక్కింది. చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న అయ్య విగ్రహాన్ని విగ్రహాన్ని ఎల్లంల గుట్టపై తిరిగి ప్రతిష్టించాలి. ఇందుకోసం గ్రామస్తులు స్థానిక అధికారులు పర్యాటకశాఖ పురావస్తు శాఖ అధికారులను సంప్రదించి, ఎల్లంల గుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రత్నాకర్ రెడ్డి కోరారు.

# నిరుద్యోగ మార్చ్

**తరిగొప్పుల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మరియు జనగామ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ హనుమకొండలో ఏప్రిల్ 15న జరిగే మిలియన్ మార్చ్ (నిరుద్యోగ రాలి) పోస్టర్ ఆవిష్కరణ చేసి తదనంతరం ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఎంతోకష్టపడి టిఎస్పిఎస్సి ఎగ్జామ్స్ రాస్తే ఈ యొక్క అవినీతి అక్రమాల ప్రభుత్వం పేపర్ లీకేజీ తో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈరోజు నిరుద్యోగుల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు అందరికీ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా టి.ఎస్.పి.ఎస్.సి. ప్రశ్నా పత్రాల లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని అదేవిధంగా ఈ యొక్క లీకేజీకి మంత్రి కేటీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రివర్గం నుండి తప్పుకోవాలని అన్నారు ఈ యొక్క అవకతవకల టి.ఎస్.పి.ఎస్.సి. ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు టీఎస్ పీఎస్సీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి అన్నారు. లీకేజీ తో నష్టపోయిన ప్రతి అభ్యర్థికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ యొక్క ఏప్రిల్ 15న జరిగే నిరుద్యోగ ర్యాలీకి తరిగొప్పుల మండలం నుండి నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్ మండల ఉపాధ్యక్షులు తలకోకుల శ్రీనివాస్ కొన్నే రాజు కర్రె పోచయ్య గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవ రాజు నాయక్ యువ మోర్చా నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యారంగ దిక్సూచి టిఎస్ యుటిఎఫ్

**జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా అధ్యయనం, అధ్యాపనం,సామాజిక స్పృహ లక్ష్యాలుగా, నీతిగా నిజాయితీగా, నిబద్ధతతతో రాష్ట్రలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఒక ఛాంపియన్ సంఘమని టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు. టిఎస్ యుటిఎఫ్ సంఘ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయం నందు సంఘ సీనియర్ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి పతాకావిష్కరణ చేసిన అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్యా విధానంలో మార్పుల కొరకు అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని, నాణ్యమైన విద్య కొరకు, ఉచిత విద్య కొరకు నిరంతరం పోరాటం చేస్తుందని ,విద్య ,వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, యూనివర్సిటీ లలో ఖాళీలు భర్తీ చేసి ఉన్నత విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టి ఖాళీలను డిఎస్సి ద్వారా భర్తీచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ.... విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సంఘం నిరంతరం పాటుపడుతుందని, అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ విద్యా, ఉపాధ్యాయులకు నష్టం చేసే సందర్భంలో ప్రభుత్వాన్ని సైతం నిలదీస్తూ, అవినీతికి దూరంగా, నిబద్ధతతతో పనిచేస్తున్న సంఘంగా టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులలో గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేష్, జిల్లా కమిటి సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, కనకయ్య, కృష్ణ, మహేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఆశాజ్యోతి

అణగారిన జీవితాలకు చిగురించే ఆశవై
నిలిచావు
హక్కులకై అలుపు ఎరగని పోరాట
యోధుడైనావు
హక్కులకై పోరాడి
అందనంత ఎత్తుకు ఎదిగి పోయావు
అజ్ఞానపు చీకటిలో
నీవు ఆశాజ్యోతి వై వెలిగావు
ఈ సడింపులను అవమానాలను
అంటరానితనానికి
సమర శంఖం పూరించావు
సవ్యచాచిగా ఎన్నో బాధ్యతలు
నిర్వర్తించావు
బడుగు బలహీన వర్గాల హృదయాల్లో
కొలువై ఉన్నావు
బహుముఖ ప్రజ్ఞాశాలివై
మాకు బాసటగా నిలిచావు
భారత రాజ్యాంగాన్ని శిల్పంగా మలిచావు
దేశం నాలుగు దిక్కుల
దేదీప్యమానంగా వెలుగుతున్నావు ప్రతి
ఒక్కరి గుండెల్లో



**చాపల మహేందర్**
**9949864152**

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం, ఎల్కతుర్తి మండలం కోతులనడుమ లోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో 9 గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ



సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హన్మకొండ జిల్లా జడ్పీ ఛైర్మెన్ డా. సుదీర్ కుమార్.

## నిత్యావసర సరుకులు అందజేత

**జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో బస్తీసేలేకే గావ్ తక్ కిద్మత్. అనే నినాదంతో జనగామ సామాజిక సేవకులు



మహమ్మద్ యాకూబ్ పాషా చేస్తున్న పలు కార్యక్రమాలు ముస్లిం మైనార్టీలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. మారుమూల గ్రామాలే లక్ష్యంలో భాగంగా చుట్టుపక్కల గ్రామ ఇమామ్లకు లింగాల గణపురం మండలం నెలుట్ల గ్రామ మజీద్ లో దాతల సహకారంతో నెలకు సరిపడే నిత్యవసర సరుకులు వారికి అందజేశారు. ఇప్పటికే పలు మండలాల్లో గ్రామాల్లో ఉన్న మజీద్ ఇమామ్లకు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశామని దాతలు సహకరిస్తే రానున్న రోజుల్లో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలు చేపడతామని హం సాత్ సోషల్ సర్వీస్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా తెలిపారు. ఇదే తరహాలో అందరూ గ్రామాల్లో ఉన్న మజీద్ ఇమామ్లను, ముస్లిం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఇమామ్లు నెల్లుట్ల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ రిజ్వాన్, ఆర్టీసీ కాలనీ మజీద్ సదర్ మోయిన్ సాహెబ్, మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల గోడ ప్రతుల ఆవిష్కరణ

**హుజూరాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుండి 20 వరకు తెలంగాణ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక శాఖ యొక్క గోడప్రతులను



గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మరియు కమిషనర్ సమ్మయ్య, అగ్నిమాపక అధికారి సిహెచ్ రాజయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17, 18 న తిరుపతిలో జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 17, 18 తేదీల్లో తిరుపతిలో జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ములుకనూర్ ఎస్ ఆర్



కె స్కూల్లో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ హాజరయ్యారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, నేటికి వరకు కూడా మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాదిగల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, తాళ్లపల్లి ఆశీర్వాదం, రామంచ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఉక్కు పిడికిలి!

విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు నడుస్తున్నాయి. స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకే బిడ్డింగ్‌లో పాల్గొంటున్నామని స్వయంగా మంత్రి కేటీఆర్ ప్రకటించారు. దీంతో తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ రగడ మొదలయ్యింది. సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఓ అధికార బృందాన్ని కూడా పంపింది. ఉక్కు ఫ్యాక్టరీ వ్యవహారాంలో బిడ్డింగ్‌లో పాల్గొనాలన్న కెసిఆర్ వ్యూహంతో అటు బిజెపి, ఇటు వైసిపి గిలగిలాడుతున్నాయి. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నచందంగా కెసిఆర్ వ్యూహం పన్నారని రాజకీయాల్లో తలపండిన వారు సైతం అంగీకరించాల్సిందే. గతంలోకి వెళితే..ఎపిలో జగన్ సిఎం అయ్యాక హైదరాబాద్‌కు వచ్చి సిఎం కెసిఆర్‌తో అలయ్‌భలయ్ జరిపారు. కలసి పనిచేద్దామనుకున్నారు. సాగునీటి సమస్యలను కూర్చుని పరిష్కరించుకుందామని అనుకున్నారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. తరవాతరవాత ఇద్దరి మధ్యా దూరం పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని పెట్టాక ఎపిలోనూ కాలుమోపేందుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కు పరిరక్షణకు నడుం బిగించారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, తెలంగాణలో సింగరేణిని కేంద్రం ప్రైవేటీకరణ చేయబోతోందన్న వార్తలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆందోళనలో పడేశాయి. ఈ పరిస్థితుల్లో స్టీల్ ఫ్యాక్టరీని ఆదుకుంటామని.. బిడ్ వేయడానికి సిద్ధంగా ఉన్నామని కేసీఆర్ సర్కార్ చేసిన ఒకే ఒక ప్రకటన ఇప్పుడు పెను సంచలనమే అయ్యింది. అయితే.. అసలు తెలంగాణ ప్రభుత్వానికి ఆ అర్హతే లేదని ఏపీ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకం అయినప్పుడు బిడ్డింగ్ లో తెలంగాణ సర్కార్ ఎలా పాల్గొంటుంది..? అని ప్రశ్నిస్తోంది. జగన్ ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణకు వ్యతిరేకమని వైసీపీ తేల్చి చెప్పేసింది. ఎలా కుదురుతుందని వైసిపికి చెందిన మంత్రి అమర్‌నాథ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సలహాదారు సజ్జల కూడా జగన్ విశాఖ ఉక్కు పరిరక్షణకు కట్టుబడి ఉన్నా రంటూ సంకేతాలు ఇచ్చినా..తెలంగాణ ప్రవేశాన్ని జీర్ణించు కోలేమన్న విషయాన్ని పరోక్షంగా తెలియ చేశారు. దీంతో ఇన్నాళ్లుగా కలిసి మెలిసిన వైసీపీ–బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఇప్పుడు ఒక్కసారిగా బద్ద శత్రువులగా మారిపోయాయి. సింగరేణి ద్వారా బిడ్‌లో పాల్గొని.. ప్రజల్లో మంచిపేరు తెచ్చుకోవడం ద్వారా ఎపిలో పాగా వేయాలని కెసిఆర్ అనుకుంటున్నారు. విశాఖ ఉక్కు విషయంలో కెసిఆర్, కెటిఆర్‌లు మాట్లాడగానే ఎపిలో ఒక్కసారిగా పరిస్థితి కెసిఆర్‌కు అనుకూలంగా మారింది. అయితే ఉక్కును రక్షించా లని, తెలుగు ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని చెప్పగానే ఎందుకనో ఎపి మంత్రులు విమర్శలకు దిగారు. విశాఖ ఉక్కు విషయంలో తెలంగాణ జోక్యాన్ని సహించలేక పోతున్నారు. నిన్న మొన్నటి వరకూ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్ జగన్ ఎంతో అన్యోన్యతగా ఉంటూ వచ్చాక ఇప్పుడు విశాఖ ఉక్కు చిచ్చు పెట్టిందా..అన్న అనుమానాలు వస్తున్నాయి. విశాఖ ఉక్కును తుక్కు కింద అమ్మకుండా అడ్డుపడితే సంతోషించాల్సిన జగన్ ఎందుకు పుల్ల వేస్తున్నా రన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది. గతకొంత కాలంగా ఇద్దరు సిఎంల మధ్య మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. దీనికితోడు తెలంగాణ మంత్రులు కేటీఆర్




ఒకలా.. హరీష్ రావు ఆంధ్రుల విషయంలో మాట్లాడిన మాటలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా మారాయి. అయితే.. అస్సలు తెలంగాణ ప్రభుత్వం బిడ్ వేయడమనేది జరిగే పని కాదని ప్రైవేటీకరణకు వ్యతిరేకం అనేవాళ్లు బిడ్ ఎలా వేస్తారని ఏపీ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. అంతేకాదు.. బిడ్డింగ్‌కు అర్హతే లేదని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ చెబుతోంది. దీంతో ఒక్కసారిగా ఏపీ తెలంగాణ మంత్రులు కేటీఆర్–గుడివాడ అమర్నాథ్ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. అయితే.. ఏపీలో బీఆర్ఎస్‌లో పాగా వేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే జగన్ సర్కార్‌ను ఇరుకున పెట్టేందుకు ప్రజల్లో సానుభూతి పొందాలనే కేసీఆర్ సర్కార్ పక్కా వ్యూహంతో అడుగులు ముందుకేస్తోందని వార్తలు వస్తున్నాయి. రాజకీయాల్లో అపర చాణక్యుడిగా పేరుగాంచిన కేసీఆర్.. ఆషామాషీగా ఏ పనిచేయరని తెలుసు. స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా కేసీఆర్ ముందుస్తు వ్యూహంతోనే అడుగులు వేస్తున్నారనే అనుకోవాలి. ఇక్కడ కేంద్రాన్ని దెబ్బకొట్టడంతో పాటు, ఎపిలో పాగా వేయాలన్న దూరదృష్టితో ఉన్నట్లు స్పష్టం అవుతోంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై రాజకీయ రచ్చ నడుస్తుండగానే మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు మరోమారు రాజకీయ దుమారాన్ని రేపాయి. తెలంగాణలోని ఏపీ కార్మికులు ఆంధ్రాలో ఓటు రద్దు చేసుకోవాలని.. ఇక్కడ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాదు.. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడు తోందని.. ఏపీ, తెలంగాణలో ఎవరి పాలన బాగుందనేది ప్రజలే చెప్పాలని కూడా అనేశారు. ఏపీ, తెలంగాణకు.. భూమి, ఆకాశానికి ఉన్నంత తేడా..? అని హరీష్ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత ఆజ్యం పోసింది. దీనిపై మరోమంత్రి కారుమూరి నాగేశ్వర రావు విమర్శలు సంధించారు. అంతేగాకుండా మరోమారు హరీష్ అసలు ఆంధ్రాలో ఏముందని అంటూ ఘాటుగానే స్పందించారు. అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణకు మించిన మాడల్ లేదని స్పష్టంచేశారు. ఏపీని గాలికొదిలిన అధికార, విపక్షాలు.. విశాఖ ఉక్కును అమ్ముతున్నా ఉలుకు లేకుండా ఉన్నారని మండిపడ్డారు. నాడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలని అడిగారు. ఇవాళ కేంద్రం హోదాను ఎగబెట్టినా ఏపీలోని అధికార పక్షం అడగదు.. ప్రతిపక్షం ప్రశ్నించదు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ప్రాపకం కోసం టీడీపీ, వైసీపీ పాకులాడుతున్నాయి. అక్కడి పార్టీలు ప్రజలను గాలికి వదిలేశాయి. తమ స్వార్థం కోసమే పనిచేస్తున్నాయని మంత్రి హరీశ్‌రావు తాజాగా విమర్శలు గుప్పించారు. మొత్తానికి ఒక రాజకీయ వ్యూహంతోనే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు అడుగులు వేస్తున్నారన్నది సుస్పష్టం. ఎపిలో అడుగు మోపడానికి ప్రాతిపదికను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వైసిపిని, బిజెపిని ఏక కాలంలో దెబ్బతీయాలన్న కెసిఆర్ వ్యూహం దాగివుంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## అలవాట్లు -అనారోగ్యం

రామపురం అనేక గ్రామంలో ఇద్దరు మంచి మిత్రులు ఉండేవారు. వారి పేర్లు ఒకరి పేరు రాము పేరు సోము. చిన్నప్పుడు ఉండి ప్రాణ స్నేహితులు. వారు చాలా బుద్ధిమంతులు. బాగా చదివే వారు వారిలో గుణగణాలు లో ఏ లోటు ఉండేది కాదు.

అందరూ వారిని చూసి పిల్లలు అంటే ఇలా ఉండాలి అని



మెచ్చుకునేవారు ఇలా కొన్ని సంవత్సరాలు గడిచాయి. వారు వారు ఇంటర్ ఫస్టియర్ అంటే 11వ తరగతికి వచ్చారు. కొందరు కాలేజీలో స్నేహితులయ్యారు. కొన్ని చెడు అలవాట్లు ఉన్నాయి. మెల్లిమెల్లిగా రాముకి కూడా అలవాటు చేశారు.

నుండి రాము సిగరెట్ తాగడం మందు వంటి మద్యం సేవించటం మొదలుపెట్టాడు. ఈ విషయం సోముకి తెలిసింది అప్పుడు సోము చాలా బాధపడ్డాడు ఎలా అయినా రాము నీ ఎప్పటిలాగా మార్చాలి అని అనుకున్నాడు. రాముకి ఒక రోజు ఒక స్నేహితుడి లా కాకుండా ఒక తండ్రిలా బాధ్యత తీసుకొని చెప్పాడు.

ఇప్పుడు రాము మళ్ళీ నేను ఇలాంటి తప్పు చెయ్యను అని అన్నాడు. కానీ మళ్ళీ ఒక రోజు రాము నీ కాలేజీ స్నేహితులు, రారా సిగరెట్ తాగడానికి వెళ్దాం. అని అన్నారు కానీ అప్పుడు రాము ఇలా అన్నాడు. నేను రాను రా ఇవి తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా చేయడం కూడా తప్పు అని చెప్పాడు. అప్పుడు కాలేజీ స్నేహితులు ఇలా అన్నారు. మనం ఇప్పుడు

ఎంజాయ్ చేయకపోతే ఎప్పుడు ఎంజాయ్ చేస్తాము అని అన్నారు. అది విని మళ్లీ తాగటం మొదలుపెట్టాడు రాము. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచాయి సోము మంచి ప్రభుత్వ ఉద్యోగి అయ్యాడు రాము. అలాగే తాగుతూ ఉన్నాడు.

కొన్ని రోజుల తర్వాత రాము అనారోగ్యం బారిన పడ్డాడు. అప్పుడు అతను దావకానికి వెళ్లి చూపెట్టుకుంటే లోపల అవయవాలు అంటే ఊపిరితిత్తులు కాలేయం కిడ్నీలు చెడిపోయాయి అని చెప్పారు. ఇప్పుడు రాము చాలా బాధపడ్డాడు సోము చెప్పినప్పుడు వినకుండా నా జీవితాన్ని నేనే నాశనం చేసుకున్నాను అని అనుకున్నాడు రాము.

నీతి: దేహం అనేది దేవుడిచ్చిన వరం. దానిని దేవాలయంగా కాపాడుకోవాలి.

– కె. రేవతి, 10వ తరగతి
జడ్పీ స్కూల్ రాయిలాపూర్
మం.రామాయంపేట, 9441762105

# ఆదర్శపురుషుని ఆత్మీయ జ్ఞాపకాలు

## అంబేద్కర్ జీవితంలో ముఖ్య ఘట్టాలు

### ఏప్రిల్ 14... బాబా సాహెబ్ జయంతి

భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి... 1891



ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మహెూమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ, భారత, తుకారాం, మోరోపంత్‌ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు.

వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశ్యులుగా, పరిగణింప బడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఏలిఫిన్స్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు. 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఏలిఫిన్స్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 1915 – 16 లో ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్యదర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహా రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రికకు సంపాదకత్వం వహించారు.

సాహూ మహారాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 24న రమాబాయ్ మరణించింది. 36లో " కుల నిర్మూలన" గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు. 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు.

ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్"గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 55వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహ మాడారు. 50 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం" స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమ పదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ, సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ – ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహెూద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సల్పి, మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంది...



–ఆర్కె సంగనభట్ల
9440595494

# ప్రతిష్టాత్మకం...అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన

## దేశంలోనే అత్యున్నత విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం అయింది. భారాస వ్యవస్థాపక అధినేత, ప్రభుత్వాధినేత కేసీఆర్ చేతుల మీదుగా అంబేద్కర్ జన్మదినమైన ఏప్రిల్ 14న విగ్రహావిష్కరిస్తున్నా.

భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి... 1891 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మహెూమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ, భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశ్యులుగా, పరిగణింప బడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఏలిఫిన్స్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు. 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25



రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఏలిఫిన్స్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 1915 – 16 లో ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్యదర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహా రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రికకు సంపాదకత్వం వహించారు. సాహూ మహారాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజక వర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు.. 36లో "కుల నిర్మూలన" గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు. 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్"గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 55వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహ మాడారు. 50 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నిక య్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్‌లో "బౌద్ధ మతం" స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమ పదించారు.

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరంలో ఎన్టీఆర్ గార్డెన్ కు ఆనుకుని ఉన్న స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఉన్న అంబేద్కర్ విగ్రహాల్లో ఇదే ఎత్తైనది. పార్లమెంటు ఆకారంలో 50 అడుగుల పీఠాన్ని నిర్మించి, దాని పైన అంబేద్కర్ లోహ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 11.80 ఎకరాల స్థలాన్ని దీనికోసం కేటాయించారు.

### 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం

2016 ఏప్రిల్ 14న శంకుస్థాపన గావించారు. పద్మభూషణ్ రామ్ వంజి సుతార్ విగ్రహ రూప శిల్పిగా, దేశం లోనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ బృందం దేశంలోని పలు ప్రాంతాలలో నెలకొల్పిన పలు విగ్రహాలను స్వయంగా పరిశీలించి వచ్చారు.

బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు, వెడల్పు 45.5 అడుగులు,

వినియోగించిన స్టీల్ 791 టన్నులు,ఇత్తడి 96 మెట్రిక్ టన్నులు, మొత్తం వ్యయం రూ.146 కోట్లతో 425మంది

శ్రామికులు పని చేశారు.


36 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనంలో రాక్ గార్డెన్,

ల్యాండ్ స్కేపింగ్, ప్లాంటేషన్, మెయిన్ ఎంట్రెన్స్, వాటర్ ఫౌంటేన్‌చ, సాండ్ స్టోన్ వర్క్, జిఆర్‌సి, గ్రానైట్ ఫ్లోరింగ్, లిఫ్ట్ ఏర్పాటు చేశారు.

ఏప్రిల్ 14నాటి విగ్రహ విష్కరణ కార్యక్రమం కోసం రూ. 10 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండు లక్షల మంచి నీళ్ల, మజ్జిగ ప్యాకెట్లు, 80 వేల స్వీట్ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. విగ్రహ విష్కరణ సందర్భంగా 20 మంది బౌద్ధ గురువులు ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపిస్తారు.

దాదాపు 750 బస్సులను వివిధ ప్రాంతాలకు పంపుతోంది. 50 వేల మంది ఆసీనుల య్యేలా విగ్రహం ప్రాంగణంలో ఏర్పాట్లు చేశారు.


విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్, బీఆర్ఎస్ ఎంపీలు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు మరో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని ఏర్పాట్లను స్వయంగా చేస్తున్నారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# జలియన్‌వాలా బాగ్ ఉదంతం ఓ రక్త చరిత్ర

నిజమైన దేశభక్తి అంటే ఏంటో నిరూపించిన మహా వీరుడు.. ఉద్దం సింగ్. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్య సంగ్రామ సమయంలో జరిగిన దురదృష్టమైన సంఘటన. జలియన్ వాలాబాగ్ అనేది ఉత్తర భారతదేశంలోని అమృత్సర్ పట్టణంలో ఒక తోట. ఏప్రిల్ 13, 1919 న ఆనాటి బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ



తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. 1650 రౌండ్ల కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 మంది మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం.

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదిని ఇంగ్లాండ్ ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద సంఘటన వేగవంతం చేసిందని చెప్పవచ్చు.జలియన్ వాలా బాగ్ ఊచకోతలో వేల మంది అమాయకులను కాల్చి చంపిన జనరల్ డయ్యర్ ను 21 ఏళ్ళ తర్వాత వాళ్ళ దేశం వెళ్ళి మరీ కాల్చి చంపిన ఉద్ధం సింగ్ నిజమైన దేశభక్తుడు. 1919, ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ సమావేశమైన ప్రజలకు మంచి నీళ్ళు ఇవ్వటానికి వాలెంటీర్‌గా వచ్చాడు. తన కళ్ళ ముందే నిరాయుధులైన సాటి భారతీయులను చంపటం చూసి ఆ బాధలో 'ఇంత మంది భారతీయులను చంపిన డయ్యర్ని చంపకపోతే.. నేను భారతీయుడినే కాదు' అని శపథం చేసుకున్నాడు.ఈ లోగా బ్రిటీష్ ప్రభుత్వం డయ్యర్ని బ్రిటన్ పంపేసింది. అతన్ని చంపటం కోసం ఉద్ధం సింగ్ కూలిపనుల నెపంతో జర్మనీ వెళ్లాడు. అక్కడి నుండి రహస్యంగా లండన్ వెళ్ళాడు . అక్కడ ఉంటూనే.. ఒక ప్రణాళికను రచించాడు. దాని ప్రకారం డయ్యర్ మార్చ్ 13న ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున మీటింగ్‌కు వెళ్తున్నాడని తెలుసుకుని.. అక్కడికి ముందుగానే చేరుకున్నాడు. డయ్యర్ తనకు కనిపించగానే.. గన్ తో కాల్చి చంపేసాడు . 'నా భారతీయుల ప్రాణాలకు నీకు ఇదే శిక్షరా..' అన్నాడు.1940, జులై 31న ఉద్ధం సింగ్ ని ఉరితీసి చంపారు. ఆ శిక్ష విధించబోయే ముందు కోర్టులో 'నేనే చేశాను ఈ హత్య. అతని మీద నాకు పగ. నేను అతనిని చంపేటంత తప్పు చేసాడు, నా దేశ ప్రజలను చంపాడు. అందుకనే వాడిని చంపేసాను. అందుకోసం 21 సంవత్సరాలు వేచి చూసాను. నేను ఈ పని చేసినందుకు సంతోషంగా ఉన్నాను. నేను మరణశిక్షకు భయపడటం లేదు. నేను నా దేశం కోసం మరణిస్తున్నాను. అది నా బాధ్యత. నా మాతృ భూమి కోసం మరణం కన్నా.. నాకు ఎక్కువ గౌరవం ఇవ్వబడుతుందని ఉద్ధం సింగ్ అన్నాడు. ఉద్ధం సింగ్ డయ్యర్ని వెతకటంలో భాగంగా కొన్ని రోజులు తిండి లేక కేవలం మంచి నీళ్ళు తాగి బతికాడు. అతని పట్టుదల, త్యాగనిరతి, సాహసం ఎంత గొప్పవో అర్థం చేసుకోవటానికి డయ్యర్ హత్యే ఉదాహరణ.

# విద్యుత్ షాక్‌తో ముగ్గు సోదరుల మృతి

## ఒకే కుటుంబంలో ముగ్గురి మృతితో విషాదం

**హైదరాబాద్,ఏప్రిల్13(ప్రజా మంటలు):** హైదరాబాద్ షేక్‌పేట్‌లో విషాదం నెలకొంది. పారామౌంట్ కాలనీలో విద్యుత్ షాక్ తో ముగ్గురు మృతిచెందారు. ఆ ముగ్గురు అన్నదమ్ములు కలిసి వాటర్ సంప్ శుభ్రం చేయడానికి వెళ్లారు. అందరూ కలిసి సరదాగా క్లీన్ చేస్తుండగా అనుకోని ఆపద వారిని చుట్టుముట్టింది. నగరంలోని పారామౌంట్ కాలనీలో విషాదం చోటు చేసుకుంది. రంజాన్ మాసంలో ఆ కుటుంబానికి తీరని అన్యాయం జరిగింది. తోడబుట్టిన అన్నదమ్ములు చావులో కూడా తోడుగా నిలిచారు. వాటర్‌సంప్ నుంచి నీటిని క్లీన్ చేస్తుండగా కరెంట్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు మృతి చెందారు. వాటర్ సంప్ క్లీన్ చేయాడానికి వెళ్లిన ముగ్గురు అన్నదమ్ముల్లో ఓ యువకుడు నీటి సంప్ వద్ద మోటర్ ఆఫ్ చేయడానికి వెళ్లారు. స్విచ్‌ఆఫ్ చేసే క్రమంలో కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అతని రక్షించడానికి వెళ్లిన ఇద్దరు యువకులు కూడా విద్యుద్ఘాతానికి గురయ్యారు. ముగ్గురూ కూడా అక్కడే కుప్పకూలి పోయి ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ముగ్గురు యువకులు విగతజీవులుగా పడిఉండటంతో కుటుంబసభ్యులు విషాదంలో మునిగిపోయారు. రంజాన్ మాసంలో తమ కుమారులు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతులు ఆనస్, రిజ్వాన్, రజాక్‌లుగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మచ్చనూరులో మంచినీటి సమస్య

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**కరీంనగర్,ఏప్రిల్13(ప్రజా మంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామ సచివాలయం ముందు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గత పది రోజుల నుంచి మంచినీళ్ల రావడం లేదని గ్రామ మహిళలు ఆందోళనకు దిగారు. అయితే నాలుగు ఏళ్లుగా పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెప్పారు. ఈ మేరకు గురువారం ఉదయం వచ్చునూరు గ్రామ చెందిన మహిళలు బిందెలతో రోడుపై బైఠాయించారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం సరికాదని, తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంచినీరు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే ఈ నిరసనను మండల స్థాయికి తీసుకెళ్తామని మహిళలు హెచ్చారించారు.

# యూపి ఝాన్సీలో భారీ ఎన్‌కౌంటర్

## కిరాతక గ్యాంగ్‌స్టర్ అసద్, అనుచరుడు గులాం హతం

**లక్నో,ఏప్రిల్13:** ఉత్తరప్రదేశ్ ఝాన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ అతీఖ్ అహ్మద్ కుమారుడు అసద్, అతడి సహచరుడు గులాం హతమయ్యారు. వీరిద్దరూ ఉమేశ్‌పాల్ హత్యకేసులో నిందితులు. వీరిద్దరి తలపై ఐదు లక్షల రూపాయల రివార్డ్ కూడా ఉంది. ఉమేశ్ పాల్ హత్య సమయంలో కాల్పులు జరుపుతున్న వీడియోలో అసద్ కూడా ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య తర్వాత అసద్, గులాం లక్నో పారిపోయారు. ఆ తర్వాత కాన్పూర్‌కు, మీరట్‌కు, ఢిల్లీకి వెళ్లినట్లు కూడా తెలిసింది. మధ్యప్రదేశ్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఝాన్సీ బోర్డర్ వద్ద పోలీసులు తమను



గుర్తించినట్లుగా అనుమానించిన వీరిద్దరూ బైక్‌పై పారిపోతూ ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇద్దరు డీఎస్పీ ర్యాంక్ అధికారులతో పాటు మొత్తం 12 మంది పోలీసులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. నిందితులపై మొత్తం 42 రౌండ్ల బుల్లెట్లు కాల్చినట్లు తెలిసింది. ఉమేశ్ పాల్ హత్య కేసులో అతీఖ్ అహ్మద్‌ను, అతడి సోదరుడు అష్రఫ్‌ను పోలీసులు ప్రయాగ్‌రాజ్ ఎంపీ, ఎమ్మెల్యేల న్యాయస్థానంలో ప్రవేశపెట్టిన రోజే ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. వాస్తవానికి గుజరాత్ సబర్మతీ జైలు నుంచి అతీఖ్ అహ్మద్‌ను, అతడి సోదరుడు అష్రఫ్‌ను రోడ్డు మార్గం గుండా ప్రయాగ్‌రాజ్‌కు తీసుకువచ్చారు. 2005లో జరిగిన బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో ఉమేశ్ పాల్ సాక్షి. న్యాయవాది కూడా. ఆయన్ను ప్రయాగ్‌రాజ్‌లో ఇంటివద్దే ఈ ఏడాది ఫిబ్రవరి 12న పట్టపగలు కాల్చి చంపారు. ఉమేశ్ పాల్‌కు రక్షణగా ఉన్న సిబ్బంది కూడా నాటి కాల్పుల్లో చనిపోయారు. కాల్పులు జరుపుతున్న వీడియోలో అతీఖ్ అహ్మద్ కుమారుడు అసద్ స్పష్టంగా కనిపించారు. నాడు పగటివేళ జరిగిన ఉమేశ్ పాల్ హత్యోదంతంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. యూపీలో శాంతిభద్రతలు లోపించాయని ఆరోపించాయి. ఘటన జరిగిన నాటినుంచీ పోలీసులు కాల్పులు జరిపి పరారైన అసద్, గులాం కోసం వెతికారు. చివరకు నిందితులిద్దరూ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఎమ్మెల్యేగా ఐదుసార్లు, సమాజ్‌వాదీ పార్టీ తరపున ఒకసారి ఎంపీగా కూడా గెలిచిన అతిఖ్ అహ్మద్‌పై వందకు పైగా కేసులున్నాయి. 2005లో బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసుతో పాటు ఇటీవల జరిగిన మరో ఘటనతోనూ అతీఖ్‌కు సంబంధాలున్నాయి. తన తమ్ముడిని ఓడించాడనే కసితో ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజు పాల్‌ను 3 నెలలకే చంపేశాడు. అప్పటికి రాజు పాల్‌కు వివాహమై 9 రోజులు మాత్రమే. నాడు రాజు పాల్ హత్య కేసులో సాక్షిగా ఉన్న ఉమేశ్‌పాల్‌ను కిడ్నాప్ చేసి హతమార్చిన కేసులో అతీఖ్ అతడి సోదరుడు ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్ ఎంపీ, ఎమ్మెల్యేల న్యాయస్థానంలో హాజరౌతున్నారు. మరోవైపు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన అసద్, గులాం మృతదేహాలను పోలీసులు ఝాన్సీ మెడికల్ కాలేజ్‌కు తరలించారు. ఎన్‌కకౌంటర్ అనంతరం శాంతి భద్రతల పరిస్థితిపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసులను అభినందించారు.

# మిర్చియార్డులో పేలిన సెల్‌ఫోన్

## రైతుకు స్వల్ప గాయాలు

**వరంగల్,ఏప్రిల్13:** వరంగల్ జిల్లాలో సెల్ ఫోన్ పేలుడు ఘటన కలకలం రేపింది. గురువారం ఉదయం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా పెద్ద గూడురుకు చెందిన ఆంగోతు రవి అనే యువరైతు తన మిర్చీ పంటను అమ్మేందుకు మార్కెట్ వచ్చాడు. ఈ క్రమంలో అతనికి తమ బంధువులు ఫోన్ చేయడంతో మాట్లాడుతుండగా.. ఒక్కసారిగా ఫోన్ చేతిలోనే పేలింది. దీంతో రైతు అప్రమత్తమై కింద పడేయడంతో తృటిలో పెను తప్పిన ప్రమాదం తప్పింది. రైతు స్వల్పంగా గాయపడినట్లు తెలుస్తోంది. అయితే సెల్ ఫోన్ వెడెక్కి పేలినట్లు సమాచారం. సెల్ ఫోన్ పైలడంతో అక్కడున్న రైతులు భయాందోళనకు గురయ్యారు. సెల్ పేటుడుకు సంబంధించిన కారణాలు తెలియాల్సివుంది. బ్యాటరీ లోపమా లేక సెల్ ఫోన్ తయారీలోనే లోపం ఉందా అనేది తేలాల్సి ఉంది.

# కెసిఆర్ నిర్ణయంతోనే ఉక్కుకు ఊపిరి

## మాజీ జెడి లక్ష్మీనారాయణ అభినందనలు

**విశాఖపట్టణం,ఏప్రిల్13:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు. తెలంగాణ నుంచి ఒక బృందాన్ని పంపి.. వైజాగ్ స్టీల్ ఈవోఐలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నందుకు కేసీఆర్ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కేసీఆర్ నిర్ణయంతో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వెళ్లకూడదని, ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచించడానికి కారణమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం బిడ్‌లో పాల్గొనాలని లక్ష్మీనారాయణ సూచించారు.

కేసీఆర్ పోరాటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై కేంద్రం వెనుకడుగు వేసిన సంగతి తెలిసిందే. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై ముందుకు వెళ్లడం లేదని కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు ప్లాంట్ పని చేసే పక్రియ జరుగుతోందని కేంద్రమంత్రి ప్రకటించారు. ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తామన్నారు.

# మతాంతరీకరణకు బ్రాహ్మణిజమే కారణం

(నిన్నటి సంచిక తరువాయి)

ప్రయత్నాలను గండి కొట్టడానికై కాకా కాలేల్కర్ కమిషన్ వేసి వాయిదా వేశారు. తర్వాత నిరాకరించారు. అలాగే మండల్ కమిషన్ అమలు సందర్భంగా కమండల్, రామజన్మభూమి, బాబ్రీ మసీదు సమస్యలను, మెరిట్ సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి ప్యారడైమ్ షిఫ్ట్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించారు. చివరకు అదే ఇష్యూతో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇలా చరిత్ర పొడవునా నూతనంగా ఎదుగుతున్న ప్రజల చైతన్యాన్ని పక్కదారి పట్టించడానికి బ్రాహ్మణిజం తన సిద్ధాంతాలకు కొత్తరూపం ఇచ్చి ప్యారడైమ్ షిఫ్ట్ చేస్తుంది. ముస్లింలను శత్రువులుగా చూపిస్తుంది.


### 37. మతాంతరీకరణకు బ్రాహ్మణిజమే కారణం

భారతదేశంలోని పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల ముస్లింల్లో 90 శాతం ప్రజలు బ్రాహ్మణిజం ఆధిపత్య వాదాన్ని, దోపిడీని, ఆర్థిక దోపిడీని, సంస్కృతిని, అసమానతలను వ్యతిరేకిస్తూ, సామాజిక సమానత్వం కోరుతూ ఇస్లాం స్వీకరించారు. ఈ విషయాన్ని పక్కదారి పట్టించి ముస్లింలను దేశద్రోహులుగా ప్రచారం చేస్తుంటారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంటారు. ఓబీసీలు హిందూ అసమానతల సంస్కృతిపై కూరుకుపోయి తమ సోదరులైన, తమకన్నా ముందు చైతన్యం పొంది ఇస్లాంలో చేరిన బీసీ, ఎస్సీలను వ్యతిరేకిస్తుంటారు. బ్రాహ్మణిజం ఇలా ప్రతీసారి ప్రతీఘాత విప్లవాన్ని విప్లవ రూపంలో ముందుకు తెస్తూ ఉంటుంది.

38. సైమన్ కమిషన్ నివేదికలో రికార్డు కానివేవీ ఆ తర్వాత జాతీయోద్యమ చరిత్రలో భాగంగా రికార్డు కాకుండా పోతున్నాయి. ఉదాహరణకు ఆంధ్రా ప్రాంతంతో సహా కలిసి ఉన్న మద్రాసు రాష్ట్రంలో పానగల్ రాజా తదితరుల నాయకత్వంలో నాన్ బ్రాహ్మిణ్ ఉద్యమం, శూద్రుల విద్య, సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. పరిపాలన సంస్కరణలు చేపట్టారు. స్కూళ్ళు పెట్టారు. అలాగే సాహు మహరాజ్ 1901లో నాన్ బ్రాహ్మిణ్ శూద్రులకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. ఇవేవీ 1935 రాజ్యాంగ నిర్మాణంలో జాతీయోద్యమ చరిత్రగా రికార్డు కాలేదు. మద్రాసు ప్రావిన్సు నుంచి సైమన్ కమిషన్‌కు నివేదికలు సమర్పించలేదు. అందువల్ల ఆ చరిత్ర బ్రిటీషు ఇండియా రికార్డు చేసిన చరిత్రలో జాతీయోద్యమ చరిత్రగా రికార్డు కాకుండా పోయింది.

39. ఆ కాలంలో వందేళ్ల అడ్వాన్స్ థింకింగ్‌తో బోంబే ప్రెసిడెన్సీలో అంబేద్కర్ చేసిన చర్చలు క్రమంగా జాతీయ స్థాయికి విస్తరించాయి. సైమన్ కమిషన్‌కు నివేదికలు సమర్పించడంతోపాటు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొనడంతో పాటు అనేకసార్లు లండన్ వెళ్లి ప్రత్యేకంగా పాలకులను కలిసి నివేదికలు, చర్చలు చేయడం వల్ల అవి మొత్తం భారత జాతీయోద్యమ చరిత్రగా విస్తరించాయి. బ్రిటీష్ పాలకులు స్వీకరించారు. దానివల్ల అంబేద్కర్ కృషి దేశవ్యాప్తమైంది. ప్రపంచవ్యాప్తమైంది. మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే పూనాలో చేసిన సామాజిక సంస్కరణలు విద్యారంగంలో నెలకొల్పిన పాఠశాలలు మొత్తం భారతజాతిని మేలుకొల్పినట్లుగా అంబేద్కర్ కృషి మొత్తం భారతజాతిని మేల్కొల్పింది. వారి కృషికి అనుకూలంగా, వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘర్షణలు, సమర్పణలు ముందుకు సాగాయి. అందువల్ల ఆధునిక భారత సమాజ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని అంటున్నాము.

40. ప్రస్తుతం ఓబీసీలకు చట్టసభల్లో, సమస్త రంగాల్లో జనాభా దామాషా మేరకు ప్రాతినిధ్యం అవసరం. అందుకు ప్రొటెక్షన్, రక్షణ, రిజర్వేషన్లు అవసరం. అందుకు అనువుగా ఇంతదాకా చరిత్ర పరిణామ క్రమంలో విజయాలు సాధించిన అంబేద్కర్‌ను ఎస్సీ రిజర్వేషన్‌లను స్ఫూర్తిగా తీసుకొని వారితో కలిసి ఉద్యమించడం అవసరం. ఎప్పటిదాకా అయితే వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ సిద్ధాంతాలు, ఆచరణ వాటి వివక్ష అనేక రూపాల్లో కొనసాగుతాయో అప్పటిదాకా ఆ వర్ణాధిక్య, కులాధిక్యతా వాదుల ఆధిపత్యమే అన్ని రంగాల్లో కొనసాగుతుంది. అందువల్ల ఓబీసీలు, ఎంబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అందరు కలిసి ఆ వర్ణాధిక్య,



కులాధిక్య వ్యవస్థలకు, సిద్ధాంతాలకు ఆధిక్య రూపాలకు వ్యతిరేకంగా ఉద్యమించి అన్నిరంగాల్లో తమ ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు దామాషా మేరకు సాధించుకోవడం అవసరం.

41. 1945-50ల మధ్య భారతదేశ జనాభాను అనుసరించి చట్టసభల్లో సీట్లు నిర్ణయించబడ్డాయి. వీటిలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించబడలేదు. ఆనాటి జనాభా 70 యేళ్ళ తర్వాత నాలుగురెట్లు పెరిగింది. ఆ మేరకు జనాభా ప్రాతినిధ్యం పెరగడానికి సీట్లు పెంచుకోలేదు. సీట్లు పెంచడం ద్వారా అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యంగా ఓబీసీలకు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం వల్ల అందరికి మేలు జరుగుతుంది. గీతను మలుపకుండానే పెద్ద గీత గీయడం ద్వారా మొత్తం అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇందుకు సాక్ష్యంగా ప్రపంచ దేశాలలో ఉన్న జనాభా నిష్పత్తి ప్రాతినిధ్యంను మార్గదర్శనంగా తీసుకోవాలి. అమెరికా రష్యా చైనా ఆస్ట్రేలియా యూరుపు దేశాల వలె ప్రజల ప్రాతినిధ్యం పెంచడానికి లోకసభలో 2650 సీట్లు , రాజ్యసభలో 1250 సీట్లు, శాసన సభల్లో మూడు రెట్లు సీట్లు పెంచుకోవలసి ఉన్నది. అపుడే ప్రజల ప్రాతినిధ్యం ప్రపంచ దేశాల వలె కొనసాగుతుందని గమనించినాము.

42. ప్రపంచంలో నిరాయుధీకరణ జరగాలి. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ప్రభుత్వంగా ఎదగాలి. పాస్‌పోర్టు ఆధార్ కార్డు తప్ప వీసా అవసరం లేని విధంగా ప్రపంచీకరణ అందరి ఆమోదంతో శాంతియుతంగా సాగాలి. ఇంకా ఎన్నో కొత్త కోరికలున్నాయి. బుద్ధుడు కోరిన శాంతియుత పరివర్తనకు మరెన్నో కొత్త కోరికలు. ఈ కోరికలు నా కోసం కాదు. భారతీయులందరు సమానంగా ప్రపంచంలో అత్యున్నతంగా ఎదిగడానికి, సమస్త రంగాల్లో అభివృద్ధి, సంక్షేమ, సాంకేతిక నైపుణ్యం నూతన సైన్స్ వికాసం, అన్వేషణలు, జీవన ప్రమాణాలు మూడున్నర రెట్లు పెరుగుతాయి.

43. ఆయాచితంగా వస్తే విలువ తెలియదు

మనం భారతరాజ్యాంగంలో ఉద్యమాలు చేసినా, చేయకపోయినా, కోరినా, కోరకపోయినా, అందరికీ సమాన హక్కులను కల్పించడం జరిగింది. బహుశా అందువల్లనేమో ఓటు హక్కుయొక్క విలువ, భారత రాజ్యాంగం యొక్క విలువ, ప్రాథమిక హక్కుల యొక్క విలువ తెలియక రకరకాల ప్రలోభాలకు, ప్రభావాలకు లోనై మెజారిటీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోకుండా తమను అణచివేసే, దోపిడీ చేసే ఆధిపత్య వర్గాలవారిని, కులాలవారిని, అసమానతల సంస్కృతిని, సనాతన ధర్మం పేరిట అణచివేతలను, దోపిడీని, అసమానతలను పెంచి పోషించే సంస్కృతిని ముందుకు తెస్తున్న వారిని ఎన్నుకుంటున్నారు.

44. ఓబీసీలు ఓటు వేయకుండా ఏ ఒక్క పార్టీ కూడా గెలువలేదు. అంత బలమైన శక్తిగల ఓబీసీలు, ఓబీసీల ఓటు బ్యాంకు ఇతరులకు ఉపయోగపడుతున్నది. తమకు తాము ఓటు వేసుకోవాలి. గెలిపించుకోవాలి. అందుకు ఇప్పటికే రాజ్యాంగంద్వారా చట్టసభల్లో అవకాశాలున్న ఎస్సీ, ఎస్టీలతో కలిసి సాధించుకోవాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిసి నడవాల్సిన అవసరం ఉంది. అది కుల వివక్ష, మత వివక్ష, వర్ణ వివక్ష, అణచివేత, దోపిడి. ఇవి నిర్మూలించడానికి, తొలగించుకోవడానికి వీరందరు కలిసి రాజ్యాధికారంలోకి రావాలి. అదే డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆశయం. ఇండియన్ లేబర్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, డిప్రెస్డ్ క్లాసెస్ అసోసియేషన్, షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ వంటి సంస్థల నిర్మాణం, పార్టీల నిర్మాణం ద్వారా అంబేద్కర్ ఇదే కోరుకున్నారు. ఇదే ఆచరించారు. అంబేద్కర్ వేసిన బాటలోనే ఓబీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుంది. కుల, మతాలను, వర్ణ వ్యవస్థను, అసమానతల సంస్కృతిని ఆచరించే పార్టీలలో గెలిచినప్పటికీ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల అణచివేత తొలగిపోదు. పైగా అణిగిమణిగి ఉండి అణచివేతకే మౌనంగా మద్దతు ఇవ్వాల్సి వస్తుంది. 70 యేళ్ళుగా జరుగుతూ వస్తున్నది ఇదే.

(ఇంకా ఉంది)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987





# నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి



**హైదరాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా మంటలు):** వెంకట్ రెడ్డి నగర్ లో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం "బసవ కళ్యాణ పీఠాధిశ్వరులు" యతీశ్వర శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి" ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించి ఆగమ శాస్త్ర రీతిలో నిర్మించాల్సిన విషయాలను ఆలయ బాధ్యులకు తెలియజేశారు. ముందుగా స్వామివారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య సలహాదారులు మహాదేవ్ బట్ల లక్ష్మణ శర్మ, చైర్మన్ గడ్డం సాయికిరణ్, ఆలయ అధ్యక్షులు ఆవుల సుధాకర్, జనరల్ సెక్రెటరీ అనిల్ గౌడ్ ,ట్రెజరర్ నవీన్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి, రాగి వెంకటరెడ్డి, పారుపల్లి హనుమంతరావు, పిసరి శంకర్ ,బిళ్ళ కంటి యాదయ్య, గోదా శంకరయ్య తదితరులు స్వామివారికి స్వాగతం పలికారు. వీరితోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారు విచ్చేసిన భక్తులకు ప్రసాదం అందజేశారు.



# అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు అద్భుతం

## దేశ చరిత్రలోనే ఓ మైలురాయి

## తెలంగాణ అభివృద్ధికి గీటురాయి

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్13:** రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నట్టు మంత్రి వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఎన్నో అద్భుత పథకాలకు శ్రీకారం చుట్టిన మేధావి సిఎం కెసిఆర్ అన్నారు. అన్నింటిని మించిన అద్భుతం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు అన్నారు. దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం, అత్యున్నతమైన సచివాలయ నిర్మాణం జరగడం, ప్రారంభోత్సవాలకు సిద్దం కావడం అదృష్టమన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన జయంతి రోజు ప్రారంభించుకోవడం మంచి పరిణామమన్నారు. ఇవన్నీ చూసే ప్రజలు రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. బిజెపికి తెలంగాణలో పప్పులు ఉడకవన్నారు. వారి ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మడం లేదన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఉచిత కరెంటుతో రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయని మంత్రి చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని.. అందుకే ప్రజలంతా తిరిగి సీఎం కేసీఆర్ పాలన కోరుకొంటున్నారని



పేర్కొన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. నిరుపేద, బడుగు, బలహీనవర్గాల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో ఉన్నాయా? అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేశామని తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన పనులన్నీ పూర్తి చేసుకుందామని చెప్పారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, రాబోయే ఎన్నికల్లో వారికి అండగా ఉంటూ ఆశీర్వదించాలని కోరారు.

## సర్పంచ్ అరెస్టుకు నిరసిసనగా బిజెపి ధర్నా, రాస్తారోకో

**హుజురాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** చెల్పూర్ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ను నిరసిస్తూ గురువారం హుజరాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ధర్నా,



రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్ గౌడ్ గ్రామంలో మంచి పనులు చేస్తూ ప్రజాభిమానం పొందడం ఇష్టం లేని కొంతమంది వ్యక్తులు కావాలని ఇలా చేయించారని అన్నారు. ఎన్నో రోజుల క్రితం గ్రామపంచాయతీ తీర్మానం చేసిన దానినే అమలు పరుస్తున్న సర్పంచ్ పై కక్ష కొద్దీ మాత్రమే తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. మట్టి విషయమై మాట్లాడడానికి పోలీస్ స్టేషన్ కు వచ్చిన సర్పంచ్ మహేందర్ గౌడ్ ను పోలీసులు కావాలనే తప్పుడు కేసులో ఇరికించారని అన్నారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని కోపంతో పోలీసుల సహాయంతో తప్పుడు కేసు బనాయించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షులుగా కటుకం రాజేష్ కుమార్

**కోరట్ల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** వెంకటాపూర్ గ్రామములో అతి పురాతణమైన వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులుగా కటుకం రాజేష్ కుమార్ నియమితులయ్యారు. ముఖ్య అతిథిగా కోరట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని అధ్యక్షులు మరియు ధర్మకర్తల మండలితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. ఆలయ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన రాజేష్ కుమార్ మాట్లాడుతూ.... దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని. భక్తులకు అన్ని సౌకార్యాలు ఉండేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట శారద లింగా రెడ్డి, ఎంపీపీ తోట నారాయణ, మాధాపూర్ సర్పంచ్ దారి శెట్టి రాజేష్,బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్ తదితరులు పాల్గొన్నారు.





మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ. వారు చేసిన సేవ కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ బడుగు బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చినా ముందుండే వ్యక్తి కొమిరెడ్డి, తన ఆశయం కల భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు నిశాంత్ కార్తికేయ

## దాతల చేయూతతో రోగులకు ఆసరా

**టిబి సూపర్ వైజర్ జయప్రకాష్**

**రాజోలి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 మంది క్షయ వ్యాధి రోగులకు రాజోలి గ్రామమునకు చెందిన దాతలు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. రాజోలి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జడ్పిటిసి కో ఆప్షన్ మెంబర్ నిశాక్, చేనేత కార్మికులు సంఘం సెక్రెటరీ వీరేస్, ఏఎన్ఎమ్



మద్దమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, గజేంద్ర రెడ్డి,మాన్ దొడ్డి హాసన్ తదితరులు బియ్యం, కంది పప్పు, కూర గాయలు, మంచినూనే, సబ్బులు, చింతపండు, ఉల్లిగడ్డలు, చక్కెర, కారం, తదితర నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు అని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలి మండలం తహశీల్దార్ శ్రీనివాస శర్మ, పంచాయతీ సెక్రటరీ క్రిష్ణ, ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమికి సేవ చేసే మంచి అవకాశం ఇది..

- **248 మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ**
- **బోయిగూడ రైల్ కళారంగ్ లో రోజ్గార్ మేళా**
- **పాల్గొన్న కేంద్ర మంత్రి జి. కిషన్రెడ్డి**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** కన్నతల్లి దేశానికి సేవ చేసే మంచి అవకాశం ఇది అని, కేంద్ర ప్రభుత్వం యువతకు భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటుందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. గురువారం బోయిగూడ లోని రైల్ కళారంగ్ లో జరిగిన రోజ్గార్ మేళా లో చీఫ్ గెస్ట్ గా పాల్గొన్న ఆయన ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిద శాఖల్లో ఉద్యోగాలు పొందిన248 మంది యువతీ, యువకులకు నియామక పత్రాలను అందచేశారు. ప్రధానమంత్రి మోదీ 71, 506 ఉద్యోగాలకు సంబంధించిన నియామకపత్రాల అందచేత ప్రొగ్రాంను రిమోట్ బటన్ నొక్కి ప్రారంభించారు . ఈసందర్భంగా ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి వర్చువల్ మోడ్ లో మాట్లాడుతూ..కొత్తగా జాబ్స్ పొందిన యువతీ, యువకులకు గ్రీటింగ్స్ చెప్పారు. అలాగే వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు చెబుతూ, అభినందించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపే ప్రయత్నంలో మీ పాత్ర కీలకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో వినూత్న మార్పు కోసం యువత శక్తి సామర్థ్యాల సద్వినియోగానికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కేంద్రమంత్రి అన్నారు. జాతీయ విద్యావిధానంలో మార్పు తీసుకొచ్చి, సాంకేతికత, సృజనాత్మకత, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రైవేటు పెట్టుబడుల ద్వారా పరిశోధనలు, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లోనూ ఎలాంటి రిఫరెన్సులు, రికమండేషన్లకు తావులేకుండా కేవలం మెరిట్ ద్వారానే ఉద్యోగాలు ఇస్తోందన్నారు.

భారత యువత శక్తి సామర్థ్యాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అపారమైన విశ్వాసం ఉందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రారంభంలో 10 లక్షల మందికి ఏడాదిలోపు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ.. ఈ సంఖ్య 12 లక్షలకు పెరిగిందన్నారు. వారందరికీ నిర్దేశిత సమయంలో ఉద్యోగాలు అందజేసే దిశగా మోదీ సర్కారు పనిచేస్తోందన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అగుమెంటెడ్ రియాలిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతికతకు కూడా కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నరేంద్రమోదీ 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో దిగుమతులు తగ్గి.. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా




నినాదంతో ఉత్పత్తి పెరిగిందని.. తద్వారా ఎగమతులు గణనీయంగా పెరిగాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. 2014లో భారతదేశంలో 5.8 కోట్ల మొబైల్ ఫోన్లు మాత్రమే దేశంలో ఉత్పత్తి అయ్యేవని.. ఇప్పుడా సంఖ్య 31 కోట్లకు పెరిగి.. రూ.2,75,000 కోట్ల విలువైన మొబైల్స్ మన దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి. విదేశాలకు కూడా మన దగ్గర తయారైన మొబైల్స్ పెద్దమొత్తంలో ఎగుమతి అవుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. పారదర్శక విధానంతో, దేశంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని, ఇందుకోసం భారతీయులంతా ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, అడిషనల్ జనరల్ మేనేజర్ ధనుంజయులు, డివిజనల్ రైల్వే మేనేజర్ అభయ్ కుమార్ గుప్త, రైల్వే, డిఫెన్స్, పోస్టల్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎన్టీపీసీ,నాబార్డ్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఐటీ (వరంగల్), ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, నేషనల్ హౌజింగ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లకు చెందిన అధికారుల తో పాటు జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్, జనరల్ సెక్రటరీ సారంగపాణి, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక నరేశ్, పాల్గొన్నారు.

### తెలంగాణ ఎందులో ముందుందో లోకానికి తెలుసు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

రైల్ కళారంగ్ ఆడిటోరియంలో జరిగిన రోజ్ గార్ మేళా కార్యక్రమం అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణ ఎందులో ముందుందో లోకానికి అంతా తెలుసునని, అవినీతి, నియంతృత్వం, అహంకారం, కుటుంబ మాఫియా, అక్రమ లిక్కర్ కేసుల్లో అన్ని రాష్ట్రాల కన్నా ముందు వరసలో ఉందన్నారు.ఉద్యోగ నియామకాలను కూడ సక్రమంగా చేయలేని అసమర్థ ప్రభుత్వం ఇది అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన కర్మ బీజేపీ వాళ్ళకు పట్టలేదన్నారు. విశాఖ స్టీల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే ఉట్టికి ఎగరనోడు..ఆకాశానికి ఎగిరినట్టు ఉందంటూ...ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ను సింగరేణి నుంచి కొంటామంటున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, అదే సింగరేణిని ప్రైవేట్ పరం చేయొద్దని ఆందోళన చేస్తుండటం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రధాని రాష్ట్రానికి వస్తే ఆందోళనలు చేసిన బీఆర్ఎస్ నేతలు రాష్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు.సింగరేణిలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న సంగతి తెలిసి కూడ బీఆర్ఎస్ నేతలు కేంద్రం పై బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. నాటకాలు ఆడటం, అబద్దాలు ఆడటం, బురద చల్లడం కల్వకుంట్ల కుటుంబానికి అలవాటుగా మారిందన్నారు. మార్గదర్శి లాంటి ప్రైవేట్ సంస్థలపై కావాలని కక్ష సాధింపుగా ఆక్రమంగా దాడులు జరపడం సరికాదన్నారు.

## జ్ఞాన వృక్షం

(కవిత)



ఆకాశమంత ఎత్తు
విశ్వమంత పెద్దగా
ఎదిగిన జ్ఞానవృక్షం
భారతీయ ఆత్మగా
మన కాలంలో
నడిచిన బుద్ధుడు
బాబాసాహెబ్
అంబేద్కర్
మూఢాచారాల చీకట్లు
ముసురుకున్నప్పుడు
దేశపుతాత్విక
మూలాల ముసుగులు
తీసిన
మూలపురుషుడు అంబేద్కర్
చదువే పేదవాని ఆయుధమని
అజ్ఞానపు చీకట్లు పారద్రోలే
వెలుతురు పుంజమని
సమస్త విద్యలను పుక్కిటుక్కిటబట్టిన
విశ్వవిశ్వంభరుడు అంబేద్కర్
రాజ్యపు రథచక్రాలకు
రాజ్యాంగ రహదారిని పరచిన
మనజాతి నిర్మాత అంబేద్కర్
నవభారత సుఖప్రదాత అంబేద్కర్

రచన
పానుగంటి రామమూర్తి
తెరసం, జనగామ

### మహనీయుల త్యాగాలు మరువలేనివి

### అంబేద్కర్ జయంతి వేడుక విజయవంతం చేయాలి

**ఇబ్రహీం పట్నం, ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మహనీయుల త్యాగాలు మరువలేనివని ఈనెల 14వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితిశంకర్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం



దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కరపత్రాన్ని ఆయన వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి మెట్టు దాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జవ్వాజి రాకేష్, తలారి నవీన్, బక్కూరి నరేష్, సోమిడి రాజకుమార్, లక్కం వినయ్, లక్కం ప్రసాద్, బక్కి లక్ష్మి, దేవమ్మ సీనియర్ అంబేద్కర్ నాయకులు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సును విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గల ఎస్ ఆర్ కె స్కూల్ ఆవరణలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇంచార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ, ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్పీ జిల్లా నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ హాజరయ్యారు. వారు



మాట్లాడుతూ సబ్బండ కులాల స్ఫూర్తి మాదిగల మహాత్ముడు అభినవ్ అంబేద్కర్ గౌరవ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 17, 18 తేదీలలో తిరుపతిలో జరగబోవు జాతీయ సదస్సుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు తిరుపతిలో జరగబోయే జాతీయ సదస్సుకు మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి పార్టీ 9 సంవత్సరాలు మేము అధికారంలోకి వస్తే 100 రోజులలోనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి, నేటికి వరకు కూడా మాట నిలబెట్టుకోనందుకు అంతేకాకుండా, పలుమార్లు బిజెపి పార్టీ జాతీయ సదస్సులో కూడా ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రాలు విన్నవించుకున్న నేటి వరకు కూడా పార్లమెంట్లో బిల్లు పెట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మాదిగ జాతి ఆకాంక్ష అయిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాబోయే పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో బిజెపి పార్టీని భూస్థాపితం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పీ నాయకులు తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, తాళ్ల పెళ్లి ఆశీర్వాదం, రామంచ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర జాతి నిర్మాణానికి ఎన్నికలు ఒక్కటే పరిష్కారం కాదు

- **ఆదివాసిల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తి బియ్యాల జనార్ధన్ రావు**
- **జాతి నిర్మాణానికి నిరంతర అధ్యయనం అవసరం**

**హనుమకొండ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** కాకతీయ






విశ్వవిద్యాలయం సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆచార్య బియ్యాల జనార్ధన్ రావు మెమోరియల్ ఫౌండేషన్ సెక్రటరీ ఆచార్య ఈ రేవతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆచార్య బి. జనార్ధన రావు 21 వ మెమోరియల్ లెక్చర్" లో పద్మశ్రీ, రామన్ మేగా సేస్స్ అవార్డు గ్రహీత ఆచార్య శాంతా సిన్హా మాట్లాడుతూ.... ఎన్నికలు ఒక్కటే ప్రజాస్వామ్యం కాదు, నిరంతర జాతి నిర్మాణానికి కృషి జరగాలి" అన్నారు. గొప్ప భారత మేధావి ఆచార్య బియ్యాల జనార్ధన్ రావు అని కొనియాడారు. తొలుత దూర విద్యా కూడలి లో ఉన్న జనార్ధన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆచార్య బియ్యాల జనార్ధన్ రావు తన పరిశోధనల ద్వారా ఆదివాసీల సమస్యలు మరియు వారి అణచివేతలు మరియు హక్కుల అణచివేతను ప్రశ్నించారన్నారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజలు ఆదరించక పోతే అది పనికి రాని అంశంగా మిగిలిపోతుందని పదే పదే గుర్తు చేసే వారన్నారు. విశ్వవిద్యాలయ లు వేదిక కావాలని, ఆచార్య తాటికొండ రమేష్ తన అధ్యక్ష ఉపన్యాసం లో క్షేత్ర స్థాయి లో ప్రజల, ఆదివాసిల సమస్యలు తెలిసిన వ్యక్తి అని, గొప్ప నాయకుడు, మేధావి జనార్ధన్ రావు అని కొనియాడారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య మురళి మనోహర్ గొప్ప ఉద్యమ కారుడు జనార్ధన్ రావు అని, తెలంగాణా ఉద్యమానికి అయన దిక్సూచి అని అన్నారు, ఆచార్య నరేంద్ర బాబు స్వాగతం పలుకగా, బివిబి అధినేత తక్కళ్లపల్లి బుచ్చిబాబు వందన సమర్పణ గావించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మారసం' కో కన్వీనర్ గా చిందం అంకారపు సునీత

**సిరిసిల్ల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మానేరు రచయితల సంఘం నూతన కార్యవర్గ కమిటీలోకి చిందం అంకారపు సునీత ను కో కన్వీనర్ గా నియామక



పత్రం గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా గ్రంధాలయంలో జిల్లా అధ్యక్షులు టి. వి నారాయణ అందజేశారు. జ్ఞానపీఠం అవార్డు గ్రహీత డా. సి. నారాయణ రెడ్డి వ్యవస్థాపక గౌరవ ముఖ్య సలహాదారులుగా మూడున్నర దశబ్దాల క్రితం స్థాపించబడిన మానేరు రచయితల సంఘం కు నూతన కార్యవర్గాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పత్తిపాక మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా నూతన కార్యవర్గం సభ్యులు చాల సంతోషం వ్యక్తపరిచారు. చిందం సునీత తనకు అప్పజెప్పిన బాధ్యతను బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టి.వి. నారాయణ పత్తిపాక మోహన్, ఎలగొండ రవి, బూర దేవా నందం, ఆడెపు లక్ష్మణ్ అంకారపు రవి, చిటికెన కిరణ్ కుమార్ నూతన కార్యవర్గ సభ్యులందరూ సాహిత్య అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ కొత్త మార్కెట్ యార్డ్ లోకి మార్చాలి

**జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చిటకోడూరులో ఏర్పాటు చేసే పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ వ్యవసాయ కొత్త మార్కెట్ యార్డ్ లోకి మార్చాలని కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్సూర్



కు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తేజావత్ గణేష్ నాయక్, డివైఎఫ్ఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భాషపాక విష్ణు, కర్ర సిద్ది మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పోతుకనూరి కనక చారి తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో కొమురం భీం విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.... బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టిన పోరాటయోధుడు కొమరం భీమాని అటువంటి మహానాయకుడిని



స్మరించుకోవడం మన బాధ్యత కొమరం భీమ్ ఆశయాల కోసం పాటు పడతానని ఆదివాసీల హక్కులకై ముందుండి నడిపిస్తానని పోడు భూముల హక్కులను ఆదివాసులకు కల్పించాలని వాటి రక్షణకై మీతో కలిసి పోరాడతానని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపిరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, మండల రమేష్, సర్పంచ్ విజయ, ఎంపీటీసీ కవిత, శంకర్, మారుతి, సిడెం భీమ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లలు స్థిర పడలేదనే మనస్థాపంతో గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య

**ముత్తారం గ్రామంలో విషాదం....**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మనస్థాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం అర్ధరాత్రి ముత్తారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మహేందర్, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి రత్న ఈనెల 9న ఆదివారం గడ్డి మందు తాగింది. 20 సంవత్సరాల క్రితం భర్త చనిపోగా కాయకష్టంతో కొడుకులను చదివిపించింది. పిల్లలు స్థిర పడలేదనే మనస్థాపంతో గడ్డి మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి ముల్కనూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఏకశిల ఆస్పత్రికి



తరలించారు. బుధవారం పరిస్థితి విషమించడంతో ఎంజిఎం తరలించారు. కాగా గురువారం వేకువ జామున మూడు గంటలకు మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్ద కుమారుడు వరుణ్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## భా.జ.పా. ఆధ్వర్యంలో (డిజిటల్ హిందూ) సమావేశం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ముల్కనూర్ రోడ్డుకు వున్న సత్యసాయి ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో (డిజిటల్ హిందూ) కార్యక్రమ సమావేశం



నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ పార్టీ సీనియర్ నాయకులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి శ్రీ,, పోల్సాని మురళీధర్ రావు విచ్చేస్తున్నారు, కావున ఎల్కతుర్తి మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ బాధ్యులు, శక్తి కేంద్ర ఇంచర్జిలు, విస్తారకులు, వివిధ మొర్చాల మండల కమిటీ బాధ్యులు, యువకులు, భారతీయ జనతా పార్టీ అభిమానులు, హైందవ బంధుమిత్రులు, అందరూ అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతంగా చేశారు.

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖార్గే దీక్షను విజయవంతం చేయండి

● అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో 14వ తేదీన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమల్లికార్జున ఖార్గే సత్యాగ్రహ దీక్ష సభ మరియు భట్టివిక్రమార్క పాదయాత్ర కార్యక్రమం కు సంబంధించి పిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ జెడ్పీచైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో, మోడీ అవినీతి పాలనను ఎండగడుతూ ప్రజాధనాన్ని అదాని అంబానీలకు దోచిపెడుతుంటే దాన్ని ప్రశ్నిస్తే రాహుల్ గాంధీ పైన కుట్రపూరితంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ప్రజల కోసం ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం కోసం రాహుల్ గాంధీ గారి సభ్యత్వ రద్దుకు నిరసనగ ఈ నెల 14వ తేదీన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఒకరోజు సత్యాగ్రహ దీక్షను నిర్వహించడం జరుగుతుంది. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ సాగర్ రావు ఆధ్వర్యంలో సుమారు లక్ష మంది తో ఒకరోజు సత్యాగ్రహ దీక్ష సభను ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ నెల 15 తేదీ నుండి ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలం లోని కొన్ని గ్రామాల నుండి కొనసాగుతుందని కావున ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, జైన ఎంపిటిసి బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందేనీ మొగిలి, ధర్మపురి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, యువజన కాంగ్రెస్ పార్టీ ధర్మపురి టౌన్ అధ్యక్షులు అప్పం తిరుపతి, ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షులు శ్రవణ్, స్తంభం కాడి గణేష్, రఫీయోద్దీన్, సీపతి సత్యనారాయణ, ఆశెట్టి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్, చిట్టనోజు రమేష్, దూడ లక్ష్మణ్, శ్రీకాంత్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## మండల సర్వ సభ్య సమావేశం

● పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి ఏప్రిల్ 13 (ప్రజామంటలు): ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ యాసంగి పంటల కొనుగోలు కోసం మొట్ట మొదటి సారిగా వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రంజాన్ సందర్భంగా పేద ముస్లిం సోదరులకు బట్టలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంపిణీ చేశారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం కర్కాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంబించారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల కేంద్రంలో రెండు ధాన్యం కొనుగోలు కేందాలను మంత్రి ప్రారంభించారు. అలాగే, పెద్ద వంగర లో రంజాన్ సందర్భంగా ముస్లిం లకు బట్టలు పంపిణీ చేశారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధారవత్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంకు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి మాట్లాడుతూ.... పనులు వేగంగా పూర్తి కావాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది. ఆయా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి కావాలి. ప్రజలకు ఆయా పథకాలు అందేలా కృషి జరగాలని, ప్రజా ప్రతినిదులు అధికారులు సమన్వయంతో పని చేయాలని దేవరుప్పుల మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చెప్పారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని హితవు పలికారు. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర పై ఏర్పాటు చేసిన పోస్టర్, కర పత్రాల ను మంత్రి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు సిహెచ్. శివలింగయ్య, శశాంక్, అడిషనల్ కలెక్టర్ లు శ్రీవాత్సవ, డేవిడ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్డిఓ రామ్ రెడ్డి, డిసిఓ లు, ఎపిడి లు, ఆయా శాఖల అధికారులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు.

## "నల్ల కలువలు", "జనారణ్యంలో జింక" కవితా సంపుటులు ఆవిష్కరణ పోస్టర్ విడుదల

**జనగామ ఏప్రిల్ 14 (ప్రజామంటలు):** జనగామ కవయిత్రి కొక్కొండ జగదీశ్వరి రచించిన "నల్ల కలువలు", "జనారణ్యంలో జింక" కవితా సంపుటులు ఆవిష్కరణ ఈనెల 20న నిర్వహించే కార్యక్రమ పోస్టర్ ను శుక్రవారం జనగామ గ్రంధాలయంలో ఆవిష్కరించారు. కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ జిల్లా అధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు విజయ ఫంక్షన్



హాల్ లో నిర్వహిస్తారు. పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులు, పుస్తకాల ఆవిష్కర్తలుగా ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, లోక కవి డాక్టర్ అందెశ్రీ పాల్గొంటారు. కవి సౌజన్య, వ్యాసాల వ్యాసుడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, మోదుగుపూలు మాసపత్రిక ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు, తేజ సాహిత్య సేవా సంస్థ, ఆలేర్ డాక్టర్ పోరెడ్డి రంగయ్య హాజరౌతారు. ఇంకా ఈ కార్యక్రమంలో పానుగంటి రామమూర్తి, శ్రీమతి భండారి విజయ, డాక్టర్ సి.హెచ్. రాజమౌళి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, అయిలా సోమనర్సింహచారి, సాంబరాజు యాదగిరి జి. కళావతి, వుప్పల వసంత, శ్రీమతి ఎం. అనిత,ఎస్. రాజకుమారి, పొట్టబత్తిని భాస్కర్, లగిశెట్టి ప్రభాకర్ పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు, సమన్వయ కర్త, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ




సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణా రెడ్డి, కవయిత్రి కొక్కొండ జగదీశ్వరి, వెంకటేశ్వర్లు, కవులు సాంబరాజు యాదగిరి, జి. కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, కొలిపాక బాలయ్య, గడ్డం మనోజ్ కుమార్, పొట్టబత్తిని భాస్కర్, జనగామ శంకర్, కొట్టె శ్రీలత, గొలుసుల ఎల్లయ్య, చాపల మహేందర్, కన్నారపు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఇటీవల పరమపదించగా వారి సతీమణి జ్యోతక్క ను, వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ జడ్పి చైర్ పర్సన్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ**



## చలో వరంగల్ నిరుద్యోగ యువకుల్లారా కదలిరండి

**నర్మెట్ట ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహిస్తున్న నిరుద్యోగం మార్చును విజయవంతం చేయాలని కడపత్రాలు మరియు వాల్ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ



కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... 36 లక్షల నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం అదే విధంగా టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ లో నష్టపోయిన విద్యార్థులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మరియు మంత్రి కేటీఆర్ ను వెంటనే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చిలో నిరుద్యోగ యువకులు లక్షలాదిగా తరలివచ్చి కెసిఆర్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కుర్ర సాయినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు జహంగీర్, ఆంజనేయులు, ప్రభాకర్, నాగేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకల్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్

**నిరుద్యోగ యువకుల్లారా కదలిరండి**

**నర్మెట్ట ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహిస్తున్న నిరుద్యోగం మార్చును విజయవంతం చేయాలని కరపత్రాలు మరియు వాల్ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ



కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... 36 లక్షల నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం అదే విధంగా టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో నష్టపోయిన విద్యార్థులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మరియు మంత్రి కేటీఆర్ ను వెంటనే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చిలో నిరుద్యోగ యువకులు లక్షలాదిగా తరలివచ్చి కెసిఆర్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కుర్ర సాయినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు జహంగీర్, ఆంజనేయులు, ప్రభాకర్, నాగేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకల్ రంజిత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడితో నాణ్యమైన విద్య

**ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**

**కోరుట్ల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండలం మాదాపూర్ గ్రామంలో మన ఊరు-మన బడి ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మౌలిక వసతుల కల్పనలో దేశంలో మన రాష్ట్రం ముందంజల్లో ఉందన్నారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్



స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వెల్లడించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల విద్యలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఉపాధ్యాయులు కూడా ప్రశాంత వాతావరణంలో పాఠాలు బోధించే అవకాశం కలిగిందన్నారు. గ్రామాలలోని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన చేపట్టి, దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య సర్పంచుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్, ఏంఈఓ గంగుల నరేషం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై కవి సమ్మేళనం

జనగామ ఏప్రిల్ 13 (ప్రజామంటలు): అందరికి ఆదర్శ ప్రాయుడు, రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ అంబేద్కర్ అని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ నామకరణం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం గురువారం కేంద్ర



గ్రంథాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం, జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎర్పాటు హర్షనీయమని అన్నారు. ఈ కవి సమ్మేళనంలో కవులు కొలిపాక బాలయ్య, కొక్కోండ జగదీశ్వరి, పొట్టబత్తిని భాస్కర్ సాంబరాజు యాదగిరి,మాన్యపు భుజేందర్, అయిలా సోమనర్సింహాచారి, జి. కృష్ణ, లగిశెట్టి ప్రభాకర్, చాపల మహేందర్, గూటం రమేష్, మామిండ్ల అంజయ్య, అంకాల సోమయ్య, జోగు సుదర్శన్, పానుగంటి రామమూర్తి, గడ్డం మనోజ్ కుమార్, గొలుసుల ఎల్లయ్య, శ్రీలత కొట్టె, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, జనగామ శంకర్ పాల్గొన్నారు.

## ఇండ్ల రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకోండి

**తహసీల్దార్ బి. శైలజ**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** చాలా ఏండ్ల నుంచి ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ఇండ్లను రెగ్యులరైజ్ చేయడానికై ఉద్దేశించిన జీవో నెంబర్ 58, 59 లను నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ మండల తహసీల్దార్ బి. శైలజ అన్నారు. గురువారం ఆమె న్యూ బోయిగూడ లోని రైల్ కళారంగ్ బస్తీలో పర్యటించి బస్తీవాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏండ్ల నుంచి ఇక్కడ ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న తమకు 25 ఏండ్ల కిందట ఇచ్చిన పట్టాలు తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేదని స్థానిక బస్తీ వాసులు తహసీల్దార్ తో మొరపెట్టుకున్నారు. జీవో 58, 59 ల ప్రకారం నామమాత్రపు ధర చెల్లించి, తమ ఇండ్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్



కార్యాలయంలో ఎలాంటి పనులు ఉన్నా నేరుగా తనను వచ్చికలవాలని, దళారులను ఆశ్రయించవద్దని తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ వెంకటేశన్ రాజు, నాయకులు ఎం.ఏ. ఫహీమ్, రైల్ కళారంగ్ బస్తీ ప్రెసిడెంట్ మహ్మద్ గౌస్, విజయ్, చిట్టి, ఉమరుద్దీన్, కళావతి, మైసమ్మ, గౌసియా, సాజిదా, కుల్సుమ్, గీత పాల్గొన్నారు.

## షాహిద్ కపూర్ బ్లడీ డాడీ

**ఫస్ట్ లుక్ విడుదల చేసిన మేకర్స్**

బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఈయన నటించిన సినిమాలు తెలుగులో విడుదల కాకపోయిన 'అర్జున్ రెడ్డి', 'జెర్సీ' వంటి సినిమాలను హిందీలో రీమేక్ చేయడంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యాడు. ఇక బాలీవుడ్‌లో ఈయనకు విభిన్న సినిమాలను చేసే నటుడుగా మంచి పేరుంది. ఇటీవలే షాహిద్ నటించిన ఫర్జీ వెబ్‌సరీస్‌కు తిరుగులేని వ్యూస్ వచ్చాయి. ప్రస్తుతం షాహిద్ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో బ్లడీ డాడి సినిమా ఒకటి. అలి అబ్బాస్ జఫార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా న్యూట్ బ్లాంచే అనే ఫ్రెంచ్ మూవీ ఆధారంగా తెరకెక్కింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఒంటి నిండా రక్తపు మరకలతో సీరియస్ లుక్‌లో ఉన్న షాహిద్ పోస్టర్ సినిమాపై విపరీతమైన అంచనాలు నెలకొల్పుతుంది. ఈ సినిమా మొత్తం హీరో నెరేటీవ్‌లోనే సాగుతుందట. అంతేకాకుండా ఒక్క రాత్రిలోనే సినిమా మొత్తం కథ జరుగుతుందట. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నేరుగా జియో సినిమా ఓటీటీలో జూన్ 9 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక దీనితో పాటు షాహిద్, కృతిసనన్‌తో ఓ రోమ్ కామ్ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది.

## పేద ధనిక తేడా లేదు ఈ ఐస్ ఆపిల్స్‌కు.

వేసవిలో మనకు స్పెషల్‌గా దొరికే పండు తాటి ముంజలు. వేసవి కాలంలో అందరికి అందుబాటులో ఉండి అటు ఆరోగ్యంతో పాటు, చల్లదనాన్ని అందించే పండ్లలో తాటి ముంజలు ఫస్ట్ ఉంటాయి. తాటి ముంజలు వీటిని ఐస్ ఆపిల్స్‌గా కూడా పిలుస్తారు. వేసవి కాలంలో మాత్రమే దొరికే ఈ తాటి ముంజలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత స్మూత్‌గా ఉంటాయి. నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా, తియ్యగా టేస్టీగా ఉంటాయి. సమ్మర్‌లో తాటి మంజలు మార్కెట్లో సందడి చేస్తాయి. తాటి ముంజల్లో ఉండే పోషక విలువలు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తాటి ముంజల్లో విటమిన్లు పుష్కలంగా గా ఉంటాయి.



## పొలాస్తేశ్వరస్వామి ఆలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు, ప్రారంభం

**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** ఆలయాల భద్రత కోసమే సిసి కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని జగిత్యాల పొలాస ఆలయ చైర్మన్ మర్రిపెల్లి కొండాల్ రావు, రూరల్ ఎంపిపి పాలేపు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస పొలాస్తేశ్వర స్వామి ఆలయంలో గురువారం సిసి కెమెరాలను ఆలయ చైర్మన్ మర్రిపెల్లి కొండాల్ రావుతో కలిసి ఎంపిపి పాలేపు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాజేంద్రప్రసాద్, ఆలయ చైర్మన్ కొండాల్ రావులు మాట్లాడుతూ పొలాసలోని పొలాస్తేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశాస్త్యం ఉందని, భక్తులకు కొంగు బంగారంగా విలసిల్లుతున్నదని ఆలయాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగల బారినుండి ఆలయాన్ని రక్షించుకునేందుకే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కోతుల బెడద లేకుండా, అలారం సిస్టమ్ తో సుమారు లక్షా 30 వెలతో సి సి కెమెరాలు ఏర్పాటు చేశామని, రాత్రి వేళల్లో ఎవరూ సంచరించిన ఫోన్ లింకప్ ఉన్నవారికి అలారం మెస్సెజ్ వస్తుందని దాంతో అలర్ట్ అయ్యే అవకాశలున్నాయని రాజేంద్ర ప్రసాద్, కొండాల్ రావులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్, వైస్ చైర్మన్



రంగు రాజయ్య, ధర్మకర్తలు గుండేటి బేబీ రాణిరాజు, పుట్ట నాగరాజు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, భారతపు భూమయ్య, షేర్ల మహేష్, గంగరాజం, గడ్డి చిన మల్లయ్య, తార నాగరాజు, ఆలయ సిబ్బంది కోండ్ర రవి, పూజారులు గోవర్ధన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని మించిన దైవం ఈ సృష్టిలో లేదు

- **జేపీసీ చైర్మన్ డ్యాగల సారయ్య**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి మరియమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గత మార్చి 27 న మరణించారు. మరియమ్మ కుమారుడు ఆశీర్వాదం, కోడలు అంజలి ఆమెకు ఎన్నో సేవలు చేసి ఏన్నో ఆసుపత్రులు తిరిగి వైద్యం చేయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్యాలెటివ్ క్యాన్సర్ కేర్ సెంటర్ పిఓ ఉమాశ్రీ రెడ్డి, అసిస్టెంట్ పీవో భగవాన్ రెడ్డి మాణిక్యాపూర్ వచ్చి ఆశీర్వాదం దంపతులకు ధైర్యం చెప్పి ఎంజీఎంలో గల క్యాన్సర్ యూనిట్ సెంటర్ కు తీసుకెళ్లి దాదాపు 2 నెలలు వైద్యం చేసి మరియమ్మ ప్రాణాలు కాపాడడానికి శతవిధాల ప్రయత్నం చేశారు. తల్లి మీద ప్రేమతో వైద్యులసేవ తత్వానికి కృతజ్ఞతలు తెలపడానికి క్యాన్సర్ రోగులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, గురువారం మండల దళిత నాయకుల ఆధ్వర్యంలో మరియమ్మ స్మారక దినం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెపిసి చైర్మన్ డ్యాగల సారయ్య హాజరై మాట్లాడుతూ మానవతా విలువలు, కనుమరుగవుతున్న నేటి సమాజంలో వృద్ధులను వృద్ధాశ్రమాలకే పరిమితం చేస్తున్న ఈ రోజుల్లో తల్లి కొరకు ఆశీర్వాదం చేసిన సేవలను అభినందించారు. ఈ సృష్టిలో తల్లికి



మించిన దైవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల బిక్షపతి, మాడుగుల అశోక్, తూముల సదానందం, ఐలయ్య, సుధాకర్, ఆశీర్వాదం, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూంల అర్హతలను సడలించాలి

- **కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ**

**జగిత్యాల ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** డబుల్ బెడ్రూం ఎంపికలో భాగంగా లబ్ధిదారుల రేషన్ కార్డు, ఆదార్ కార్డ్, బ్యాంక్ అకౌంటు మరియు ఓటర్ కార్డు ముఖ్య ప్రమాణికంగా తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుంది. జగిత్యాల పట్టణంలో చుట్టూ ప్రాంతాల నుండి వలస వచ్చి 10 సం. నుండి ఇక్కడే నివాసముం టున్నవారికి రేషన్ కార్డు గతంలో ఉన్న గ్రామాల పరిధిలోనే రేషన్ కార్డు పొంది తిరిగి జగిత్యాలకు మార్చుకునే అవకాశం రాకపోవడం వల్ల ప్రభుత్వం కూడ 'ఒకే దేశం ఒకే రేషన్ కార్డ్' అని మరియు ఆన్లైన్ అయిన కారణంగా ఎక్కడున్న బియ్యం తీసుకునే అవకాశం కల్పించడం వల్ల లబ్ధిదారులు కార్డును జగిత్యాల పట్టణంకు మార్చుకోలేక పోయారు. ఇలాంటి వారికి కూడా దరఖాస్తు చేసుకునే అవకాదం కల్పించాలని 35 వ



వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గత 10 నుండి 15 సంవత్సారాల మధ్య పట్టణంలో జీవనం సాగిస్తూ ఇక్కడే ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంటు, ఓటర్ కార్డు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లు ఇక్కడ అడ్రస్ ల తోనే పొంది ఉండి కేవలం రేషన్ కార్డ్ మార్చుకోకపోవడం వల్ల లబ్దిదారులు నష్టపోతున్నారు. కావున వీరందరికి ఒక్కసారి అవకాశం కల్పించి పూర్తి స్థాయి విచారణ జరిపి మంజూరు చేయగలరని ఆమె కోరారు. జగిత్యాల మున్సిపాలిటీకి సంబంధించి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు 100% శాతం అర్హులై ఉండి కేవలం సమగ్ర కుటుంబ సర్వేలో యుఎల్బీ ఉద్యోగి అని వ్రాయడం వల్ల వీరు అనర్హులుగా చూపడం జరుగుతుంది. మీరు సంబంధిత మున్సిపల్ కమీషనర్ ద్వారా విచారణ జరిపి అర్హులుగా ప్రకటించాలని కోరారు.

## మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి

- **వార్షికోత్సవ సన్నాహక ఏర్పాట్లు**

**వారణాసి ఏప్రిల్ 13 (ప్రజామంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి (ఎంబిబిఎస్) 17 వ (సప్తాదశ) వార్షి కోత్సవం అవిముక్త క్షేత్రంమైన వారణాసి క్షేత్రంలో నిర్వహించడానికి నిర్ణయచడమైనది. సన్నాహక ఏర్పాట్ల గూర్చి అధ్యక్షులు బ్రహ్మ శ్రీ దోర్భల కృష్ణ మూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ ఘణపురం రాంప్రసాద్ శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మ శ్రీ సిరిసిల్ల. రామశర్మ మరియు సంయుక్త కార్యదర్శి బ్రహ్మ శ్రీ యల మంచి చంద్రశేఖర శర్మ హైదరాబాద్ నుండి వారణాసి కి గత సోమవారం బయలుదేరి వారణాసికి వెళ్ళడం జరిగింది. మే నెల 17 నుంచి 21వ తేదీ వరకు సంస్థ 17 వార్షికోత్సవాన్ని కాశీ విశాలాక్షి అన్నపూర్ణ సమేత విశ్వనాథ స్వామి వారి సన్నిధి లో నిర్వహిస్తున్నామని అధ్యక్షులు తెలపారు. గత 16 సంవత్స రాలు లోకకల్యాణార్థం ద్వాదశ జ్యోతిలింగ క్షేత్రాలు, నేపాల్ లోని పశుపతినాథ్ క్షేత్రం మరియు అష్టాదశ శక్తి పీఠాలలో వార్శికోత్స వాలను అత్యంత వైభవంగా జరిపామని ఈ సంవత్సరం కాశీలో నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమం వారణాసి లో గల "మార్వాడీయువక్ సంఘ భవనం" వేదికగా పాంచాహ్నిక ఆగమం ప్రకారం ఐదు రోజుల కార్యక్రమం ఉంటదని దీనిలోభాగంగా ప్రతీరోజూ శ్రీ శారదా చంద్రమౌళీశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,



శతచండీహవనము మరియు కుంకు మార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాదాపు 3వందల మంది సభ్యులు పాల్గొంటారని వీరికి కాశీ దర్శనంతో సహా అయోధ్య మరియు నైమిశారణ్య క్షేత్రాల దర్శనం కూడా చేయిస్తున్నామని తెలిపారు.

## 16న సూర్య చిత్రం టైటిల్ ప్రకటన

కొత్త తరహా కథలు, ప్రయోగాత్మక చిత్రాలకు ప్రాధాన్యతను ఇచ్చే సూర్య.. ప్రస్తుతం ఓ భారీ పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. 'శౌర్యం' శివ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను ఏకంగా పది భాషల్లో త్రీడీలో రూపొందిస్తున్నారు. సూర్య కెరీర్‌లో ఇది 42వ చిత్రం. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. మూవీ టైటిల్ అనౌన్స్‌మెంట్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 16న ఉదయం 9.05 నిముషాలకు టైటిల్‌ను రివీల్ చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంది. ఆయుధాలతో గుర్రంపై స్వారీ చేస్తున్న ఓ యోధుడు ఒక కొండ చివరి నుండి మరో కొండ పైకి జంప్ చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దిశాపటాని హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఇదిలా ఉంటే తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేసే ఎ÷-లాన్‌లో ఉన్న సూర్య.. చందు మొండేటి దర్శకత్వంలో ఓ సినిమా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల చెన్నై వెళ్లి ఓ స్టోరీ కూడా వినిపించాడట చందు. త్వరలోనే ఈ కొత్త ప్రాజెక్ట్‌పై క్లారిటీ రానుంది.

## నాకెలాంటి ప్రమాదం కలగలేదు

**షూటింగ్ ప్రమాద వార్తలపై సంజయ్ దత్**

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఓ సినిమా షూటింగ్ సమయంలో గాయపడ్డాడన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే అలాంటిదేమీ లేదని సంజయ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కన్నడ సినిమా 'కేడి' షూటింగ్ చేస్తుండగా సంజయ్ దత్ గాయపడ్డాడని వార్తలు వచ్చాయి. ఈ సినిమా లో యాక్షన్ కింగ్ గా పేరు వున్న అర్జున్ సర్జ మేనల్లుడు ధృవ్ సర్జ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ సినిమా కోసం ఒక పెద్ద యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తుం డగా ఈ ప్రమాదం సంభవించింది అని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తల్లో ఎటువంటి నిజం లేదని, తాను గాయపడలేదని సంజయ్ దత్ సాంఘీక మాంద్యం ద్వారా స్పష్టం చేసాడు. ట్విట్టర్‌లో దీని గురించి ఒక పోస్ట్ పెడుతూ, ఇవన్నీ అవాస్తవాలు అని, తాను ఆరోగ్యంగా, శుభ్రంగా వున్నాను అని చెప్పాడు. ప్రస్తుతం 'కేడీ' సినిమా షూటింగ్ చేస్తున్నాను అని, తాను చేసే సన్నివేశాలు అన్నిటికీ ఈ సినిమా యూనిట్ సభ్యులు చాలా ముందు జాగ్రత్తలు తీసుకొని మరీ చేస్తున్నారని అంటూ యూనిట్ వాళ్ళని అభినందిస్తూ పోస్ట్ కూడా పెట్టాడు సంజయ్ దత్. దీనితో అతను ప్రమాదంలో గాయపడ్డాడు అనే వార్తలు అబద్దాలు అని తేలిపోయింది. 'కేడి: ది డెవిల్' దర్శకుడు ప్రేమ్ కూడా సంజయ్ దత్‌తో వున్న ఫోటోని ట్విట్టర్ లో పెట్టాడు.

## మహేశ్ బాబుతో రాజమౌళి సినిమా

**హనుమాన్ స్ఫూర్తితో సాగేలా కథ**

దర్శకుడు రాజమౌళి పేరు భారతీయ చలనచిత్ర పరిశ్రమలో మారుమోగిపోతోంది. ఆయన ఇప్పుడు మహేశ్‌బాబు హీరోగా రూపొందించే జంగిల్ అడ్వెంచర్ మేకింగ్ పై దృష్టి సారించారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఈ ఏడాది చివరకు షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉంది. మహేశ్‌బాబు నటించే తొలి పాన్ ఇండియా



సినిమా ఇదే. 2025లో విడుదల చేయాలనే ఆలోచన దర్శకనిర్మాతలకు ఉంది. రామాయణంలోని హనుమంతుడి స్ఫూర్తితో మహేశ్ బాబు క్యారెక్టర్ ఉంటుందనే వార్త ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. మహా బలశాలి అయిన ఆంజనేయుడిలా ఈ సినిమాలో మహేశ్‌బాబు పాత్ర ఉంటుందని అంటున్నారు. కథ స్వరూపం ఇదీ అని పూర్తిగా తెలియకపోయినా అడవుల్లో అక్రమాలు జరిపే వారిపై విరుచుకు పడే రీతిలో మహేశ్ బాబు పాత్ర ఉంటుందని అంటున్నారు. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపుదిద్దుకొనే ఈ సినిమా షూటింగ్ అమెజాన్ అడవుల్లో జరుగుతుందని సమాచారం. ఒక పక్క షూటింగ్‌కు ప్లాన్ చేసుకుంటూనే మరో పక్క సినిమాలోని కీలకమైన విఎఫెక్స్ వర్క్‌ను లాస్‌ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో చేయించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రాజమౌళితో కలసి ఈ ప్రాజెక్ట్‌లో పనిచేయడానికి డిస్నీ, సోనీ వంటి అంతర్జాతీయ చిత్ర నిర్మాణ సంస్థలు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయాలు అందజేస్తామని ఈ రెండు సంస్థలు ఆయనకు ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది.

## పవన్ కళ్యాణ్ ప్రాజెక్ట్ ఓజి

**16న ముంబైలో షూటింగ్ అంటూ ప్రచారం**

పవన్ అభిమానులే కాదు.. ప్రేక్షకులు సైతం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ 'ఓజి'. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాపై ఎక్కడలేని బజ్ ఉంది. ఒక్క ప్రీ లుక్ పోస్టర్‌కే సోషల్ మీడియా షేక్ అయిందంటే ఏ రేంజ్‌లో ఈ సినిమాపై అంచనాలున్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూనే ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ఈనెల 16 నుంచి మొదలు కాబోతున్నట్లు తెలుస్తుంది. ముంబైలో తొలి షెడ్యూల్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ మొదటి షెడ్యూల్‌లో పవన్, ప్రియాంక అరుళ్ మోహన్‌లపై సీన్ల చిత్రీకరిస్తారట. ఇప్పటికే చిత్రయూనిట్ ముంబైకి బయల్దేరినట్లు టాక్. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమాకు ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. ఆర్‌ఆర్‌ఆర్ వంటి ఇండస్ట్రీ హిట్‌ను నిర్మించిన దానయ్య ఈ సినిమాకు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమా కోసం పవన్ 60రోజుల కాల్షీట్లు ఇచ్చాడని తెలుస్తుంది. దీనితో పాటుగా పవన్ హరిహర వీరమల్లు అనే పీరియాడిక్ సినిమా చేస్తున్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇక మేనల్లుడు సాయిధరమ్‌తో కలిసి నటిస్తున్న వినోదయ్ సిత్తం రీమేక్ కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమాకు పి. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నాడు. వీటితో పాటుగా పవన్, హరీష్ శంకర్‌తో ఉస్తాద్ భగత్‌సింగ్‌ను కూడా లైన్లో పెట్టాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ మొదలుపెట్టనుంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com